

# మనం

చిత్తూరు | తిరుపతి

బుధవారం 6, ఆగస్టు 2025

4 పేజీలు




# ఇక మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా వెళ్లొచ్చు..

**ఈ నిబంధనలు తప్పనిసరి!**



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహిళలకు కానుక అందించనుంది. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమల్లోకి రానుంది. ఈ విషయాన్ని ప్రభుత్వం కూడా ఇప్పటికే ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి 'స్త్రీశక్తి' అనే పేరు పెట్టినట్లు నెట్టింట ఓ టికెట్ చక్కర్లు కొడుతోంది. ఈ పథకం కింద మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చు. ఈ పథకం అమలుతో రాష్ట్రంలోని రూ.2.62 కోట్ల మంది మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణించే అవకాశం పొందనున్నారు. ఆగస్ట్ 15 నుంచి ఉచిత బస్సు పథకం అమలు కానుండగా నేపథ్యంలో మహిళలు గుర్తించుకోవాల్సిన రూల్స్ , కావాల్సిన గుర్తింపు పత్రాలు గురించి తెలుసుకుందాం.

**కావాల్సిన గుర్తింపు పత్రాలు**

ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం పొందాలంటే గుర్తింపు పత్రం తప్పనిసరి. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు వంటి గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించాల్సి ఉంటుంది. ఈ పథకం కింద రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించవచ్చు. ప్రయాణించే సమయంలో మహిళలకు జీరో ఫేర్ టికెట్ జారీ చేస్తారు. ఈ టికెట్‌లో ప్రయాణ సమాచారంతో పాటు పథకం ద్వారా ఎంత డబ్బు ఆదా అయ్యిందన్న వివరాలు కూడా ఉంటాయి. వయస్సుతో సంబంధం లేకుండా అన్ని వయోజన మహిళలూ ఈ పథకానికి అర్హులు.

**ఏఏ బస్సుల్లో ప్రయాణించవచ్చు?**

మహిళల సాధికారతను ప్రోత్సహించడంతో పాటు ఆర్థికంగా సహాయపడే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేయనుంది. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉన్నాయి. ఇందులో 74 శాతం అంటే 8,548 బస్సుల్లో ఈ పథకం వర్తించనుంది. పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ వంటి బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. అలాగే విద్యార్థుల కోసం నడిపే బస్సులు, డిపోలలో ఉన్న స్పేర్ బస్సులు కూడా ఈ పథకం పరిధిలోకి వస్తాయి.

**ఉచిత పథకం వర్తించని బస్సులు:**

కొన్ని బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం వర్తించదు. సూపర్ లగ్జరీ, ఏసీ బస్సులు, గరుడ, అమరావతి వంటి ప్రీమియం బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులో ఉండదు. అంతర్రాష్ట్ర సర్వీసులకు కూడా ఈ పథకం వర్తించదు. ఈ పథకానికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో ప్రకటించనున్నారు.

# కార్వేటి నగరంలో తొలిసారిగా శ్రీ వరమహాలక్ష్మీ వ్రతం



తిరుపతి,ఆగస్టు 05,మనం న్యూస్:కార్వేటినగరం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో కొలువైయున్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి సన్నిధానంలో వరమహాలక్ష్మీ వ్రతాన్ని తొలిసారిగా ఈ ఏడాది ఆగస్టు 8వ తేదిన ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు.ఈ పర్వదినాన శ్రీ వరమహాలక్ష్మీ వ్రతంలో పాల్గొనదలచిన భక్తులు (ఇద్దరికి) రూ.500 చెల్లించి ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ లో ఆలయం వద్ద టికెట్లు పొందవచ్చు. వ్రతంలో పాల్గొన్న గృహస్థులకు ఉత్తరీయం, రవికె, లడ్డు, అప్పం, బ్యాగ్, కుంకుమాది ప్రసాదములు బహుమానంగా అందజేస్తారు.ఆగస్టు 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు కార్వేటినగరం శ్రీ వేణుగోపాల స్వామివారి తెప్పోత్సవాలుకార్వేటినగరం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో ఆగస్టు 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు తెప్పోత్సవాలు వైభవంగా జరుగనున్నాయి.ఇందులో భాగంగా మొదటి రోజు ఆగస్టు 6వ తారీఖున శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు, ఆగస్టు 7, 8వ తేదీల్లో శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారు సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమిస్తారు.ఈ మూడు రోజుల పాటు ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 గంటల నుండి 6.30 గంటల వరకు తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.ఈ సందర్భంగా హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# మంచి పేరు ఓర్వవలేకనే మిథున్ రెడ్డి పై అక్రమ కేసులు

**చౌడేశ్వరమ్మ తల్లి చంద్రబాబు నాయుడు కు మంచి బుద్ధిని ప్రసాదించు...**

**అక్రమ కేసుల నుంచి ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరయ్యేలా చూడు..**

**మదనపల్లె వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక పూజలు**



మదనపల్లె, ఆగష్టు 5,మనం న్యూస్: నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద 101 కొట్టిన వైసిపి నాయకులుపెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మంచి పేరు ఓర్వలేక రాజంపేట పార్లమెంటు సభ్యులు పివి మిథున్ రెడ్డి పైన అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని కూటమి ప్రభుత్వం, సిఎం చంద్రబాబునాయుడు పైన మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ విమర్శలు గుప్పించారు. మంగళవారం సిల్క్ నగర్ నీరుగుట్టివారిపల్లి చౌడేశ్వరి ఆలయంలో మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ధ్వజస్తంభం వద్ద 101 టెంకాయలు కొట్టి ఎంపి మిథున్ రెడ్డి కి త్వరగా బెయిల్ మంజూరు కావాలని అక్రమ కేసుల నుండి బయటపడాలని కోరుకున్నారు. నిస్సార్ అహమ్మద్, వైసిపి నాయకులు ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించమ్మా, ఎంపీ మిథున్ రెడ్డికి బెయిల్ మంజూరయ్యేలా చూడమ్మా అంటూ మ్రొక్కుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ లేని లిక్కర్ స్కాం సృష్టించి ఎంపీ మిథున్ రెడ్డి పై అక్రమ కేసులు బనాయించడం దురదృష్టకరమన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ఓర్చుకోలేక కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. నిరంతరం ప్రజాశ్రేయస్సుకై పరితపించే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి వైసీపీ శ్రేణులు అండగా నిలుస్తున్నాయని, త్వరలోనే ఎంపి మిథున్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంపీ పనిచేస్తుంటే, ఆయన గొంతుక నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి అన్నమయ్య జిల్లా వైసీపీ చేనేత విభాగం అధ్యక్షులు శీలం రమేష్, తొగట కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శీలం రమణమ్మ, బీరంగి రేవతి, మునిశేఖర్ కౌన్సిలర్లు ఎం.వి రమణ, రామిశెట్టి శివయ్య,ఈశ్వర్ నాయక్, నూరూల్లా, మహేష్ బాబు, శారద రెడ్డి, వినుతా భాయి, నాగమణి పెద్దఎత్తున వైసిపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16 వరకు

## శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

3లో



**Pass Port Missing**

Name: **AGASTYA REDDY**
USA CITIZEN,
PASS PORT NO : A15876662,
MISSING IN ALIPIRI
MAIN ROAD.Tirupati.










# వృధాగా పోయే గోదావరి జలాలను వినియోగించు కుంటే ఇందులో కుట్రేముంది

**మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాస్**



శాంతిపురం మండలం ఆగస్టు 5 మనం న్యూస్:సముద్రంలోకి వృధాగా పోయే గోదావరి జలాలను... వినియోగించు కుంటామని మేం చెబుతుంటే ఇందులో కుట్ర ఏముందో అర్థం కావడం లేదు అని టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు.తెలుగు ప్రజలు ఎక్కడున్నా.. ఏ రాష్ట్రంలో ఉన్నా.. వారి సంక్షేమాన్నే మేం కోరుకుంటాం.ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతంలో ఉన్న అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి.. ప్రారంభోత్సవాలు పూర్తి చేసి.. నీళ్లందించని తెలుగుదేశం పార్టీ తెలంగాణకు ఎందుకు అన్యాయం చేస్తుంది.. అని ప్రశ్నించారు. ఎందుకు కుట్రలు పన్నుతుంది.వృధాగా పోయే జలాలను వినియోగించుకుంటామని మా మంత్రి లోకేష్ చెబితే... ఇందులో కుట్ర కోణం ఏముందో హరీష్ రావు చెప్పాలి.ఏపీ కుట్ర పన్నుతోందంటూ హరీష్ రావు చేసిన కామెంట్ల వెనుక తాము అనుకున్న విధంగా కుట్రలు చేయలేకపోతున్నామనే ఆందోళనే ఎక్కువగా కన్పిస్తోంది.మీరు రాజకీయంగా లబ్ది పొందాలనుకుంటే.. మీ రాష్ట్రంలో ఉన్న ఇతరాత్ర అంశాలను ప్రస్తావించుకోండి.మీ రాజకీయం మీరు చేసుకోండి.అంతే కానీ సెంటిమెంటును రెచ్చగొట్టి లబ్ది పొందేలా వ్యవహరించడం సరికాదు.సెంటిమెంటును రెచ్చగొట్టడం.. రాజకీయ పబ్బం గడుపుకోవడం మీకు అలవాటైన వ్యవహరమే.మీరు రాజకీయంగా బలహీనంగా ఉన్నప్పుడు.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సెంటిమెంట్ రాజేసి రాజకీయం చేసే మీ నైజం అందరికీ తెలిసిందే.కాళేశ్వరానికి అనుమతులు లేవని లోకేష్ మాట్లాడ లేదు హరీష్ రావు పూర్తి స్థాయి అనుమతులు రాకుండానే కాళేశ్వరం ప్రాజెక్టును ప్రారంభించారని మాత్రమే గుర్తు చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టును మేమేనాడూ వ్యతిరేకించ లేదు. పైగా ఎగువన ప్రాజెక్టులు కట్టుకున్నా.. మాకెలాంటి అభ్యంతరం లేదనే కదా మా ముఖ్యమంత్రి చెబుతున్నారు.

లోకేష్ ను ఉద్దేశించి మీ కామెంట్లు చూస్తుంటే మీ బాధ బనకచర్ల గురించి కాదని మద్యం చిక్కుల్లో చిక్కుకున్న మీ మిత్రుడు జగన్ మోహన్ రెడ్డి గురించి అని అర్థం అవుతుంది. గురువులు గురు దక్షిణలు గురించి ఏదేదో మాట్లాడుతున్నారు మీ మామ కేసీఆర్ కూడా మా చంద్రబాబు గారి శిష్యుడే కదా..?అయినా గతంలో మీ మామ కేసీఆరే.. రాయలసీమను రతనాల సీమగా చేస్తామని ప్రకటించారు.. మీరేమో.. రాయలసీమకు లబ్ది చేకూర్చే ప్రాజెక్టును అడ్డుకుంటున్నారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల కేవలం ఏపీకే కాదు.. తెలంగాణకు మేలు జరుగుతుంది అది గుర్తించి మాట్లాడాలని హరీష్ రావుకు గౌని శ్రీనివాసులు హితవు పలికారు.


## శ్రీ పద్మావతి అమ్మవారి వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు

3లో





# ప్రజల చేతుల్లోనే ప్రభుత్వం!



**మన మిత్ర యాప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి!**

పూతలపట్టు ఆగస్టు 5 ( మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర సహాయక సేవ మనమిత్ర యాప్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజల చేతులనే ప్రభుత్వం ఉందని పూతలపట్టు పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ నవీన్ అన్నారు మంగళవారం సచివాలయం కార్యాలయం నుండి మన మిత్ర యాప్ బ్యానర్ తీసుకుని ప్రభుత్వ చేత ప్రభజలకు ఉపయోగపడే సౌకర్యాల కోసం ప్రజలకు అవగాహన కల్పించారు మంగళవారం పూతల పట్టినందుకు సంత కావడంతో మండల నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వస్తూ ఉంటారు అందులో భాగంగా వారు మన మిత్ర యాప్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు అరచేతిలోనే వైకుంఠాన్ని చూపిస్తానని నమ్మబలికి ప్రజలను నమ్మించి మోసం చేసే మోసగాళ్లను మనం ఇదివరకు ఎన్నో చూసి ఉంటాం అందుకు భిన్నంగా ప్రభుత్వం ప్రజల మోసపోకుండా ఉండడం కోసం ప్రజలకోసం సేవ చేయడానికి అన్ని ప్రభుత్వ సేవలో ఇంటి వద్ద నుంచే పొందుటకు వీలుగా మన మిత్ర గవర్నమెంట్ వాట్సాప్ యాప్ ను రూపొందించింది అని దానిని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని పూతలపట్టు పంచాయతీ కార్యదర్శి చంద్రమౌళి సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ నవీన్ పేర్కొన్నారు వాట్సాప్ నెంబర్. (9552300009) మీకు కావలసిన మీయొక్క సదుపాయాల గురించి ఈ నెంబర్కు వాట్సాప్ మెసేజ్ పంపించి హాయ్ అని మెసేజ్ పంపిస్తే మీరు ఎంచుకోవలసిన సదుపాయాలన్నీ డిస్ప్లే ద్వారా మీకు కనిపిస్తుందని దాని ద్వారా మీకు కావలసిన సదుపాయం పై క్లిక్ చేసి సద్విని చేసుకోలే అవసరం ఉందన్నారు ఈ సందర్భంగా మనమిత్ర యాప్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలో పొందుట గురించి ప్రజలకు వివరించారు ప్రజలు ప్రభుత్వ సేవలో పొందుటకు క్యూఆర్ కోడ్ వెబ్ తో సెల్ఫోన్ ద్వారా స్కాన్ చేస్తే ప్రభుత్వ సేవలో ప్రజలకు అవసరమైన వివిధ పౌర సేవలో కనిపిస్తూనే అందులో ప్రజలకు ఏది కావాలన్నా వాటి ద్వారా ఇంటి నుండి పొందుటకు అవకాశం కల్పించిందని అన్నారు అందులో 525 సేవలో ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో పూతలపట్టు పంచాయతీ కార్యదర్శి టు అనిత ఇంజనీర్ అసిస్టెంట్ పూజిత వెల్ఫేర్ స్వాతితదితరులు పాల్గొన్నారు.

# పళ్ళతోట సబ్సిడీలను ఉపయోగించుకోవాలి

**ఉద్యాన శాఖ అధికారులు**





రామసముద్రం, ఆగష్టు 5 మనం న్యూస్:ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రామసముద్రం మండలం, కాపల్లి గ్రామంలో మామిడి కాయ కోతనంతరం తీసుకోవలసిన చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మదనపల్లి ఉద్యాన అధికారి ఈశ్వర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యాన శాఖ తరపున రైతులకు అందుబాటులో ఉన్న పథకాలైన మామిడి, అల్లనేరేడు, దానిమ్మ, జామ, వంటి పండ్ల తోటలకి రైతులకు సబ్సిడీలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే ఎస్సీ ఎస్టీ రైతులకు మల్చింగ్ పేపర్ కు, పూల మొక్కలకు, కూరగాయల మొక్కలు నాటిన వాళ్ళకి ఎకరాకు 8000 రూపాయలు సబ్సిడీలు ఉన్నట్లు తెలియజేశారు. అలాగే నీటి నిల్వకుంటలకు 50 శాతం రేయితీ చొప్పున 75 వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. అలాగే ఎవరైనా పాలిహౌస్, షేడ్ నెట్ హౌస్ నిర్మించుకుంటే 50% రాయితీ వర్తిస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమానికి హాజరైన కెవికె శాస్త్రవేత్త డాక్టర్ ఏ శ్రీనివాసులు మాట్లాడుతూ మామిడిలో ప్రస్తుతం చేయవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు ఇందులో భాగంగా కొమ్మ కత్తిరింపులు, ముదురు చెట్ల పునరుద్ధరణ, తల మార్పిడి విధానం మరియు కొత్తగా చెట్లు నాటే రైతులు ట్రైనింగ్/ ప్రూనింగ్ చేయవలసిన పద్ధతుల గురించి రైతులకు వివరించారు ప్రస్తుతం మామిడి లో కతరింపులు చేపట్టవచ్చు అని తెలిపారు.

మామిడిలో కొమ్మ కత్తిరింపులు గురించి రైతులకు వివరిస్తూ, కత్తిరింపులకు సికేచర్, లాఫర్ %ఽ% రంపము లాంటి పరికరాలను వాడాలని సూచించారు. మామిడిలో కొమ్మకాత్తిరింపులు చేసే విధానం గురించి వివరిస్తూ గాలి వెలుతురు లోపలికి ప్రసారించే విధంగా లోపల భాగంలో అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను కత్తిరించాలని సూచించారు. అదేవిధంగా, ఎండ లోపలికి కాండం మీద పడేటట్టుగా తల భాగంలో ఉండే కొమ్మలను తీసివేయాలని తెలిపారు. ఈ కొమ్మ కత్తిరింపులు చేసేటప్పుడు కాయకొత తర్వాత ఉండే కణుపుదాక కొమ్మను కత్తిరించాలని తెలిపారు. అదేవిధంగా కొమ్మ కత్తిరింపుల్లో భాగంగా తూర్పు పడమర దిశల్లో గాలి లోపలికి బాగా పరిసరించే విధంగా ఆ వైపు ఉండే గుబురు కొమ్మలను తీసివేయాలని తెలిపారు, కొమ్మ కత్తిరింపుల అనంతరం బోర్డ్ మిశ్రమం 1% లేదా కాప్పర్ ఆక్సీ క్లోరైడ్ 2.5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయడం ద్వారా వ్యాధులు నివారించవచ్చని సూచించారు.అలాగే టమాటో, రోజా తోటలను పరిశీలించి రైతులకి సూచనలు చేసారు. మండల వ్యవసాయ అధికారి జాఫర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం యంత్రికరణ ప్రతేక దృష్టి పెట్టి ప్రస్తుతం రైతులు వాడుతున్న అన్ని రకాల పరికరాలను సర్వే చేసి అలాగే రైతులకి కావలసిన పరికరాల వివరాలను ఆప్ నందు నమోదు చేసే కార్యక్రమం చేస్తున్నాంమని, కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రాలలో నమోదు చేసుకోవలసినదిగా తెలియచేసారు. ఈ కార్యక్రమం లో రైతులు,ఆర్ ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రావెల్ ఇసుక అక్రమ రవాణా చేసింది

## చెవిరెడ్డి కుటుంబం కాదా...?

**ప్రశ్నించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.**



చంద్రగిరి ఆగస్ట్ 5 మనం న్యూస్ : గతంలో గ్రావెల్ ఇసుక అక్రమ రవాణా చేసింది చివరికి కుటుంబం కాదా అని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపా నాయకులను ప్రశ్నించారు. మంగళవారం చంద్రగిరి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రగిరి వ్యవసాయం మార్కెట్ యార్డు చైర్మన్ గౌస్ బాషా మాట్లాడుతూ గతంలో వైకాపా ప్రభుత్వం చంద్రగిరిలో టాక్టర్ల్ యూనియన్ లీడర్ గా ఉంటూ నగదు వసూలు చేసింది ఎవరు...? ఇసుక అక్రమ రవాణా చేసింది చెవిరెడ్డి సోదరుడు రఘునాథ్ రెడ్డి కాదా అని వైకాపా నాయకులకు గుర్తు చేశారు. తుడా నిధులు దుర్వినియోగం చేసింది కుటుంబమే అని అన్నారు. మండల అధ్యక్షుడు ముండ్లూరి బాలకృష్ణమూర్తి( బాల) మాట్లాడుతూ వైకాపా నాయకులు మీరు పదే పదే చిత్తూరు సంస్కృతి తెచ్చారని ప్రశ్నిస్తున్నారు. ఎక్కడ అన్యాయం, అక్రమాలు చేసామని మీరు ఆరోపిస్తున్నారు. ఏ నాయకుడు, కార్యకర్తలు మరియు ప్రజలకు ఎమ్మెల్యే నాని అన్యాయం చేశారని నిరూపించండి. అని సవాల్ విసిరారు. ఎమ్మెల్యే నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కాదని వైకాపా నాయకులు మాట్లాడారు. టిడిపి నాయకులు సమాధానం చెబుతూ, ఎమ్మెల్యే పులివర్తి నానిది. పాకాల మండలం పులివర్తి వారి పల్లె లో జన్మించారు. గతంలో పాకాల మండలంలో సర్పంచ్ గా ఐదేళ్లు పరిపాలించారని, పాకాల మండలం చంద్రగిరి నియోజకవర్గం అని గుర్తు చేశారు.పట్టణ అధ్యక్షుడు ధనంజ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చేస్తుంటే మీరు మీ వైకాపా నాయకులు నానిపై బురద చల్లడం సభ్యత కాదని హితవు చేశారు. రాజకీయ పార్టీలు అతీతంగా చంద్రగిరిని అభివృద్ధి చేద్దాం...! ముందుకి రండి కలిసి పని చేద్దామని పత్రిక ముఖ్యంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డి సి ఎంఎస్ చైర్మన్ పల్లి నేని సుబ్రహ్మణ్యం నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు మహా ప్రస్థానం అధ్యక్షులు వీరంగారి రమేష్ రెడ్డి, నరసింగాపురం వ్యవసాయ శాఖ సహకార సంఘం చైర్మన్ రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రాయల్, నాయకులు విసిరి పార్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# సెల్ ఫోన్ దొంగలను అరికట్టడమే మా ధ్యేయం

**వారపు సంతలో పోలీసులు ప్రత్యేక నికా**

**బిమద్యం సేవించి ఆటో నడిపితే కఠిన చర్యలు: సిఐ కృష్ణమోహన్**





పూతలపట్టు ఆగస్టు 5 (మనం న్యూస్): పూతలపట్టు వారపు సంతలో సీఐ కృష్ణమోహన్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీసులను ప్రత్యేకంగా నికాపెట్టారు గడిచిన కొన్ని రోజులుగా ప్రతి మంగళవారం పూతలపట్టులో జరుగు సంతలో సెల్ఫోన్ దొంగతనాలు జరుగుతున్నాయి అన్నారు దీనికి అరికట్టడం కోసం పోలీసులు ప్రత్యేక నికా పెట్టినట్లు ఆయన తెలిపారు మంగళవారం సీఐ కృష్ణమోహన్ ఎస్సై తేజస్విని సిబ్బంది రాజేంద్రనాయుడు కలసి సంత జరుగు ప్రాంతం మొత్తం చుట్టి సెల్ ఫోన్ దోపిడీ దొంగలను పట్టుకోవడం కోసం నిఘా ఏర్పాటు చేశారు మండల కేంద్రంలో ప్రతి మంగళవారం సంత జరుగుతుంది ఈ సంతకు వ్యాపారం చేసుకొనుటకు పలమనేరు నుండి చిత్తూరు ఐరాల పాకాల పెనుమూరు మండలాల నుంచి వ్యాపారస్తులు వచ్చి వ్యాపారం చేసుకుంటూ వెళు తుంటారు గృహ అవసరాల కోసం కూరగాయలు తీసుకోవడం కోసం మండలంలో నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు వస్తూ ఉంటారు ఈ రద్దీని చూసుకొని కొంతమంది మద్యానికి బానిసైన యువకులు సెల్ఫోన్ దొంగలించుకుని పోతూ ఉంటారు ఈ సంత ఉదయం ఎనిమిది గంటలనుండి రాత్రి 9 గంటల వరకు జరుగుతూ ఉంటుంది దీనిని అదునుగా భావించిన కొంతమంది సెల్ఫోన్ దోపిడి దొంగలు సెల్ఫోన్లో అపహరించుకు పోతుంటారు ఇలాంటి దొంగలను పట్టుకోవడం కోసం రద్దీ ఉన్న ప్రదేశం లో నిక ఉంచామని సీఐ కృష్ణమోహన్ తెలిపారు దీనికి తోడు సంతకు వచ్చి ప్రజలు కొంతమంది ఆటలలో ప్రయాణిస్తుంటారు మద్యం సేవించి ఆటోలో నడిపితే తీవ్రంగా పరిణామాలు ఎదుర్కొంటారు పి ఆయన ఆటోవారిని హెచ్చరించారు

# ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

**లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారిచే పి ఈ ఎస్ హాస్పిటల్**



కుప్పం ఆగస్టు 5 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి నాటారువీదిలో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారుపుట్టిన గంటలోపే శిశు వుకు తల్లి(ముర్రి)పాలు పట్టించాలని తల్లిపాలు అమృతంతో సమానమని పి ఈ ఎస్ ఆసుపత్రిలోని ప్రముఖ పీడియాట్రిషన్ డా. రూపకుమార్ వెల్లడించారు. మంగళవారం స్థానిక నాటారు వీదిలోని అంగాల పరమేశ్వరి దేవాలయం నందు సభను ఉద్దేశించి తల్లిపాల ప్రాముఖ్యత వివరిస్తూ తల్లి పాలు అత్యంత శ్రేష్టమైనవి, తల్లిపాలని శిశువులకు అమృతతుల్య మైనవన్నారు. తల్లిపాలు జీవితకాలం పని చేసే టీకా గా భావించాలన్నారు, ప్రతి శిశువు మెదడు చురుకుగా పని చేయడంతోపాటు, జ్ఞాపకశక్తి పెరిగేందుకు దోహదపడుతాయన్నారు. ఆరునెలల పాటు శిశువుకు రోజు తల్లి పాలు తాగించాలని, ఈ పాలలో విటమిన్ ఏ అధిక మోతాదులో ఉండడం వల్ల పిల్లల కళ్ళు ప్రకాశ వంతంగా ఉంటాయని 6 నెలల వరకు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలన్నారు. నీళ్లు, తేనె, గ్లూకోజ్ నీరు, జంతువుల పాలు, బయట విక్రయించే పాలు వంటివి ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యం పాడవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ మహేష్ అంబ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరక ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధి నిరోధకశక్తి పెరగడానికి తల్లి పాలు ఎంతో దోహదపడ తాయన్నారు. తల్లి పాలు అవగాహన కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు జరుగుతుందనీ, తల్లి పాలు శిశువులకు ఎంత ముఖ్యమో దాని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అవ గాహన కల్పించడమే ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశ్యమ న్నారు. స్థానిక నాయకురాలు తిరుమగల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ వారికి మరియు పి ఈ ఎస్ హాస్పిటల్ బృందానికి సభకు హాజరు అయిన తల్లులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సెల్వం , కోశాధికారి లెనిన్ బాబు, డైరెక్టర్స్ సెంథిల్ కుమార్ , శివ , జయరాం నాయుడు, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ లియో క్లబ్ కోఆర్డినేటర్స్ మాధవన్ , గంగాధర్ , స్థానిక నాయకులు మునెప్ప , ప్రకాష్ , సురేష్ , కుమార్ మరియు పి ఈ ఎస్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ స్కూల్ లో పుస్తకాల వితరణ



పలమనేరు ఆగస్టు 5 మనం న్యూస్:మండల ప్రజా పరిషత్ స్కూల్ నందు, పలమనేర్ నేషనల్ హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ మరియు సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావుచే పుస్తకాల వితరణ.ఎంపీపీ స్కూల్లో మధుమోహన్ రావు ద్వారా, 40 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, స్కూల్ హెడ్మాస్టర్ పి చంద్ర తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ....ఇదే స్కూల్లో ఒకటి నుంచి ఐదు వరకు చదివిన మధుమోహన్రావు సామాజిక సేవా కార్యకర్త అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేస్తుంటారని, ఆయన తల్లిదండ్రులు నడిచిన బాటలోనే మధు కూడా నడిచి సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, తనకున్నంతలో, కార్యక్రమాలు చేయడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ...ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసే శక్తి భగవంతుడు ఆయనకు ప్రసాదించాలని, ఎంతోమంది కోటీశ్వరులు ఉన్న, సమాజ సేవ చేయాలని దృక్పథం కొంతమందికే ఉంటుందని, ఆ కోవలోకే మధుమోహన్ వస్తారని ఆయన తెలియజేశారు.మధుమోహన్ మాట్లాడుతూ....ఒకటి నుండి ఐదు వరకు నేను చదివిన స్కూలుకు, చిన్నపాటి వితరణ చేయడం నాకు సంతోషాన్ని కలిగిస్తుందని, వేల సేవా కార్యక్రమాలు చేశానని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే శక్తి ఆ భగవంతుడు ప్రసాదించాలని, పిల్లలు బాగా చదివి వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, స్కూల్ హెడ్మాస్టర్ పి చంద్ర, టీచర్లు కే రేవతి, ఏఎస్ కళావతి, ఏ లావణ్య, కె హేమలత మరియు మధుమోహన్రావు స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పకృతి వ్యవసాయం, మౌలిక విధానాలపై అవగాహన సదస్సు.





పీలేరు ఆగస్టు 5 మనం న్యూస్: పీలేరు డివిజన్ పరిధిలోని పీలేరు, కె.వి పల్లి మండలాల్లో ఆర్ ఎస్ కె సిబ్బందికి మూడు రోజులు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ ఆధారిత పకృతి వ్యవసాయ కార్యక్రమం రైతు సేవా కేంద్రం దొడ్డిపల్లి లో మంగళవారం ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశంలో పీలేరు వ్యవసాయ సహాయ సంచాలకులు రమణా రావు మాట్లాడుతూ పకృతి వ్యవసాయం ప్రాధాన్యత ,పకృతి వ్యవసాయ మౌలిక విధానాలకు సంబంధించి వివరించడం జరిగింది. అన్నమయ్య జిల్లా లో పనిచేస్తున్న డాక్టర్ పవన్ కుమార్, సుభాషిని సుబ్బరామయ్య వ్యవసాయంలో ఉపయోగించవలసిన ఘన జీవనామృతం, ద్రవ జీవనామృతం, బీజామృతం వివిధ రకాల కషాయాలను గురించి తయారు చేసే విధానాన్ని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివశంకర్ మండల వ్యవసాయ అధికారిని రమాదేవి కేవీ పల్లి ఏవో మాధవి కరుణాకర్ అల్తాఫ్ నజీర్ రైతు సేవ కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు.

## మిథున్ రెడ్డి త్వరగా జైలు నుండి విడుదల కావాలి

**శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసిన మండల వైసీపీ నాయకులు**



రామసముద్రం,ఆగస్ట్ 5 మనం న్యూస్:మండలం లోని మినికి గ్రామంలో శ్రీకళ్యాణవేంకటేశ్వర స్వామి ఆలయంలో వైసీపీ మండల కన్వీనర్ కేశవ రెడ్డి, వైసీపీ స్టేట్ జనరల్ సెక్రటరీ గెవన్న మినికి సర్పంచ్ జమున సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం 11గంటలకు ఎంపి మిథున్ రెడ్డి విడుదల కావాలని స్వామివారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించి వైసీపీ మండలం నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. మండల వైసీపీ అధ్యక్షులు కేశవ రెడ్డి, జమున సుబ్బారెడ్డి,స్టేట్ బిసి జనరల్ సెక్రటరీ గెవన్న, వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్ వైస్ ఎంపిపి రమణారెడ్డి వీరు మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ కు గురైన రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి ని 18రోజులైన కూటమి ప్రభుత్వం నిర్బంధంలో ఉంచడం ఎంతవరకు న్యాయమని అని అన్నారు. పెద్దిరెడ్డి కుటుంబం పై కక్ష కట్టి వారి కుటుంబాన్ని అవమాన పాలు చేయాలని ధోరణితో చంద్రబాబు నాయుడు లోకేష్, పవన్ కళ్యాణ్ కక్ష సాధింపు చర్యగా సంబంధం లేని కేసులో మిథున్ రెడ్డి ఇరికించి కూటమి ప్రభుత్వం ఆనందం పొందుతున్నారన్నారు. కోర్టు నందు తక్షణమే విచారణ జరిపి ఆయనను విడుదల చేయాలని మా నాయకుడు కడిగిన ముత్యం లా బయటకు వస్తారన్నారు. మిథున్ అన్నను వెంటనే విడుదల చేయాలంటూ నాయకులు కార్యకర్తలు హోరెత్తించారు. జై జగన్ జై పెద్దిరెడ్డి, జై మిథున్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు.మిథున్ రెడ్డి వెంటనే విడుదల కావాలని శ్రీకళ్యాణవెంకటేశ్వర ఆలయంలో అన్న దానం చేశారు.ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి గెవన్న, జమున సుబ్బారెడ్డి, భాస్కర్ గౌడ్ నియోజకవర్గం బిసి నాయకులు దొడ్డిపల్లె ఆనంద, కేసీ పల్లె ఈశ్వర్ రెడ్డి, వైసీపీ యువనాయకుడు తిమ్మారెడ్డి,మండల వైసీపీ బిసి అధ్యక్షులు రెడ్డి వీరే గౌడ్,మహబూబ్ బాషా, శ్రీనివాసులు రెడ్డి రైతు విభాగం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి,సి హెచ్ ప్రకాష్, దర్శన్ గౌడ్, ఎంపిటీసీ పార్వతమ్మ, వాసుదేవరెడ్డి, మున్వర్ బాషా, కృష్ణప్ప, అంబరీష్ సిపి రమణ, మినికి నాగరాజ, సుబ్బిరెడ్డి, నారాయణ, గొల్లపల్లె నాగరాజ, కేశవ, శేషు, నరసింహులు,మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మన మిత్ర సేవలను సద్వినియోగం చేసుకోండి:తాశీల్దార్ భాగ్యలక్ష్మి

**ప్రజలకు విస్తృత అవగాహనలు కల్పిస్తున్న అధికార యంత్రాంగం**




చిన్నగొట్టిగల్లు ఆగస్టు 5 మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సేవలను ఇకనుంచి మన మిత్ర యాప్ ద్వారా పొందవచ్చునని చిన్నగొట్టిగల్లు మండల తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం తాశీల్దార్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న మన చేతుల్లో ప్రభుత్వం వాట్సప్ గవర్నన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటి వివరాలు, సర్టిఫికెట్ల దరఖాస్తులు, తదితర అంశాలు అన్నింటిని వాట్సప్ నెంబర్ 9552300009 ద్వారా పొందవచ్చునని అన్నారు. మన మిత్ర వాట్సప్ నెంబర్ నుంచి పొందే సేవలు ప్రజల చేతుల్లో ప్రభుత్వం అనే జవాబుదారితనం మాదిరిగా ఉంటుందన్నారు. అనంతరం ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సతీష్ కుమార్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానకిరామ్, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేశ్వర రెడ్డి పంచాయతీ కార్యదర్శులు రామ్మోహన్ గిరిబాబు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.




## తల్లి పాలే బిడ్డ కు శ్రేయస్కరం

### సిడిపిఓ సుజాత

తంబళ్లపల్లి మనం న్యూస్: మండలం లోని తంబళ్లపల్లి ఐ సి డీ ఎస్ ప్రాజెక్టు పరిధిలో ఐసిడిఎస్ ఆఫీసు ఆఫీస్ నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలు గురించి ఆఫీస్ నందు మీటింగ్ నిర్వహించడం అయింది ఈ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రుపాలు పట్టించాలి ఇది మొదటి టీకాగా .తల్లిపాలు కేవలం ఆరు నెలల వరకు ఇవ్వాలి క్యాన్సర్ వంటి జబ్బులు రాకుండా నివారించుకోవచ్చు తల్లి బిడ్డ అనుబంధం ఏర్పడుతుంది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది ఈ విషయాలన్నీ సిడిపిఓ సుజాత మేడం వివరించారు హాజరై తల్లిపాలు గురించి తీసుకోవాల్సిన ఆహారము తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించారు ఆరోగ్యశాఖ జి కీర్తి సిస్రాన్ సి హెచ్ ఓహాజరైనారు. తల్లిపాలు ప్రాముఖ్యత తల్లి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఫోర్డ్ సంస్థ తరఫున నర్సింహులు వారి బృందం పాట రూపంలో తల్లిపాలు ప్రాముఖ్యత గురించి పాటలు పాడి వినిపించారు.అంగన్వాడీ కార్యకర్తలు అందరూ హాజరై ఈ కార్యక్రమంలో తల్లిపాలు ప్రాముఖ్యత గురించి గ్రామస్థాయిలో తల్లులకు వివరించాలని సిడిపిఓ గారు తెలియజేశారు సూపర్వైజర్స్ చంద్రకాంత్ రమణమ్మ నాగలక్ష్మి నౌజియా బేగం అందరూ హాజరయ్యారు ఆయన అంగన్వాడి కార్యకర్తలు అందరూ హాజరయ్యారు

## ప్రమాదంలో పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యం

### గ్లౌజులు,షూలు లేకుండానే విధులు నిర్వహణ

### స్పందించని మున్సిపల్ అధికారులు



బి.కొత్తకోట ఆగస్టు 5 మనం న్యూస్: పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రమాదం పొంచి ఉంది. గ్లవుజులు,షూలు లేకుండానే విధులు విధులు నిర్వహిస్తూ తమకు తెలియకుండానే అనారోగ్యం పాలవుతున్నారు. పారిశుధ్య కార్మికులకు కనీస భద్రత కల్పించడంలో బి.కొత్తకోట నగర పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు .ప్రతిరోజు పట్టణంలో మురుగునీటి కాలువలలో దిగి మలవిర్జన తోపాటు మురికినీటిని శుభ్రం చేస్తున్నారు.పారిశుద్ధ్య కార్మికులకు కనీసం మాస్కు గాని,చేతులకు గ్లౌజులు గాని కాలవల్లో దిగి పనిచేసేటప్పుడు గాజు పెంకులు గుచ్చుకునే అవకాశం ఉన్న వాళ్లకు షూస్ గాని,మెడికల్ కిట్లు గాని నగర పంచాయతీ అధికారులు మంజూరు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.ఏడు రోజులు సమ్మెలో పాల్గొన్నప్పుడు మీకు ఈఎస్ఐ కార్డులు,ఈపిఎఫ్ కార్డులు,ఆవిడెంట్ కార్డులు.హెల్త్ అలేవ్సులు 6000,యూనిఫాంలు ఇస్తామని హామీ ఇచ్చారని,ఇన్ని రోజులు గడుస్తున్న కనీసం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని పారిశుద్ధ కార్మికులు వాపోయారు.బి.కొత్తకోట నగర పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతుందని పలువురు ప్రజలు అభిప్రాయపడ్డారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే పారిశుధ్య కార్మికులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పారిశుధ్య కార్మికులకు అవసరమైన వస్తువులు సరఫరా చేయాలని కోరారు.

## ఇన్స్పెక్టర్ సుమన్ ప్రియ అధికారుల విచారించునుగా నాయకులు బెదిరింపు

### మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్న ఇన్స్పెక్టర్



బంగారుపాలెం ఆగస్టు 4 మనం న్యూస్ పూతలపట్టు నియోజకవర్గం . బంగారుపాలెం మండలం మొగిలిశ్వర స్వామి ఆలయంలో ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న సుమన్ ప్రియ సస్పెండ్ పై మంగళవారంస్థానిక ఆలయంలో అన్నమయ్య జిల్లా దేవదాయ శాఖ అధికారి విచారిస్తుండగా అధికారి పార్టీ నాయకులు. ప్రసాదు. ధనుంజయ నాయుడు. కొంతమంది నాయకులు. నా వ్యక్తిగత కులము గురించి. నా కూతురు వివాహ జీవితాల గురించి. నా గురించితక్కువ చేసి మాట్లాడారు. పదిమందిలో హీన హీనముగా మాట్లాడి ఇబ్బంది కలిగించారు. చిత్తూరులో మరో ఇన్స్పెక్టర్ తిమ్మారెడ్డి. డిపార్ట్మెంట్ కూడా. ఇన్స్పెక్టర్ సుమన్ ప్రియను మాట్లాడారు. ఆలయానికి సంబంధం లేని వ్యక్తులు మాట్లాడి అవమానపరిచాడని మీరే ముందు కన్నీళ్లు పెట్టుకుంది. అధికారులపై ఇలాంటి చర్య తీస్తే ఆత్మహత్య శరణమని పేర్కొంది. కౌండింగ్లో 13000. నా చేత ఉన్నందున నాపై తప్పుడు ఆరోపణలు చేశారు. ఈ విషయంపై 1.6.2025. తేదీన జరిగింది. ఈ విషయంపై ఆరోపణలు జరిగి సస్పెండ్ చేశారు. మళ్లీ ఎన్కోరికి అని పిలిచి కొంతమంది నాయకులు నన్ను హే రహీనముగా మాట్లాడారు. నేను బ్రాహ్మణ కులానికి చెందినది. నేను ముస్లిం కొలతని పెళ్లి చేసుకున్నాను. ఆ వ్యక్తిగత విషయాలపై మా ఆడము తగదు. పై అధికారులు విచారించి నాకు న్యాయం చేయాల్సిందిగా మీడియా ముందు మీడియా మిత్రులకు కోరారు.

## ఘనంగా ముగిసిన రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవం




తిరుపతి, ఆగస్టు 5 మనం న్యూస్ :మూడు రోజుల పాటు జరిగిన రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవాలు మంగళవారం పురుషుల యువజన సమ్మేళనంతో ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ ఆధ్యాత్మికత మనసులోని అంతరాలకు తీసుకుని వెళుతుందని అన్నారు. భారతీయ సంస్కృతి సనాతనమైనదని, అందరూ కలసి జీవించాలని అది చెబుతుందని గుర్తు చేశారు. ప్రకృతిని కాపాడుకుంటూ, జంతువులను ప్రేమించాలని అన్నారు. జంతువులు దేవుళ్ళ వాహనాలని తెలిపారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతల గురించి రామకృష్ణ మిషన్ అనేక పుస్తకాలు ప్రచురించాయని అన్నారు. ధ్యానం చేసి మనస్సును జయించ వచ్చునని తెలిపారు. దీనికి ముందు తిరుపతి రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి సుకృతానందజీ మాట్లాడుతూ ఆశ్రమ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగానే కాకుండా శ్రీలంక, బంగ్లాదేశ్ లలోనూ జరుగుతుంటాయని చెప్పారు. 1893లో చికాగో సమావేశంలో వివేకానంద మాట్లాడుతూ అక్కడి వారిని ఉద్దేశించి 'సిస్టర్స్ అండ్ బ్రదర్స్ ఆఫ్ అమెరికా' అనడంతో అక్కడి సభ కరతాల ధ్వనులతో మారు మోగిందని అన్నారు. భారత దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలి పోయిందని, దీనికి కారణం సమైక్యత లేక పోవడమేనని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్వీ ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, నెల్లూరు రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి హృదానందజీ, విజయవాడ ఆశ్రమ సహాయ కార్యదర్శి స్వామి శితికంఠనందజీ ప్రసంగించారు. వివిధ విద్యాలయాలు నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి అమ్మవారి వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు

### టీటీడీ ఆలయాల్లో 'సౌభాగ్యం' కార్యక్రమం






తిరుచానూరు, ఆగస్టు 05 (మనం న్యూస్) ఆగస్టు 8వ తేది వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. భక్తులు అమ్మవారి దర్శనాన్ని సౌకర్యవంతంగా పొందేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా తిరుచానూరు ఆలయం పరిధిలో ప్రత్యేక క్యూ లైన్లు, భక్తులకు అన్నప్రసాదం, తాగునీటి సరఫరా, శోభాయమానంగా విద్యుద్దీపాల అలంకరణలు, పుష్పాలంకరణ, పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 నుండి 12 గంటల వరకు ఆస్థాన మండపంలో వరలక్ష్మీ వ్రతం నిర్వహించబడుతుంది. భక్తులు ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు ఆలయం పరిధిలో ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయడంతో పాటు ఎస్వీబీసీ ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు అందించనున్నారు. అదే రోజు సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై మాడ వీధులలో విహరిస్తారు. ఈ శోభాయాత్ర భక్తులను కనువిందు చేయనుంది.

టిటిడి ఆలయాల్లో సౌభాగ్యం: మహిళా భక్తులకు 'సౌభాగ్యం' కార్యక్రమం ద్వారా అమ్మవారి అనుగ్రహం అందేలా చర్యలు చేపట్టారు. అదేవిధంగా, రెండు తెలుగు రాష్ట్రాల్లోని 51 టీటీడీ స్థానిక ఆలయాల్లో నిర్వహించే 'సౌభాగ్యం' కార్యక్రమం ద్వారా మహిళా భక్తులకు అక్షింతలు, పసుపు దారాలు, కుంకుమ, కంకణాలు, శ్రీలక్ష్మీ అష్టోత్తర శతనామావళి పుస్తకం, గాజులు వంటి పవిత్ర సామగ్రిని పంపిణీ చేయనున్నారు. టీటీడీ ఆలయాల్లో సదరు అధికారులు, సిబ్బంది ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

### ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16 వరకు

# శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మోత్సవ ఏర్పాట్లను సంబంధిత ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయండి: జిల్లా కలెక్టర్**

**అంగరంగ వైభవంగా శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు**

**లక్షలాదిగా భక్తులు తరలిరండి . . స్వామి వారు ఆశీస్సులు పొందండి**

**భక్తులు, ఉభయదారులకు సంతృప్తి స్థాయిలో దర్శనం కల్పించడమే ధ్యేయం: పూతలపట్టు ఎం ఎల్ ఏ**





బంగారుపాళ్యంకాణిపాకం, ఆగస్టు 05:లిఆగస్టు 27 మనం న్యూస్. నుండి సెప్టెంబర్ 16 వరకు 21 మంగళవారంశ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కాణిపాకం ఆలయ ఈఓ కార్యాలయం లోని సమావేశ మందిరంలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పూతలపట్టు ఎం ఎల్ ఏ కె. మురళి మోహన్, జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, ఈ ఓ పెంచల కిషోర్, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 27 నుండి సెప్టెంబరు 16 వరకు శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య శాఖ, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లకు సంబంధించి ఆలయ ఈఓ అధ్యక్షతన సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం చేయడం జరిగిందని, ఈ కమిటీ ద్వారా ప్రాథమిక కార్యాచరణ ప్రణాళికరూపొందించాలన్నారు.ఆలయ ఈవో, విద్యుత్ అధికారులు, ఫైర్ ఆఫీస్ అధికారులు సమగ్రంగాఆలయం వెలుపల, ఆలయంలోపల విద్యుత్ సౌకర్యం ఎలా ఉన్నది, ఎక్కడెక్కడ లోటుపాట్లు ఉన్నాయో పరిశీలించాలన్నారు, ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చిత్తూరు నుండి, కాణిపాకం వచ్చే రోడ్లకు ఇరువైపులా ముళ్ళ చెట్లు, పొదలను చదును చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు, చిత్తూరు ఆర్డిఓ ఆధ్వర్యంలో ప్రోటోకాల్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రోటోకాల్ నందు ఎమ్మార్వోలను, డిప్యూటీ ఎమ్మార్వోలను విధులు నిర్వహించడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయుచున్నామని తెలిపారు చిత్తూరు ఆర్డీవో పర్యవేక్షణలో పై కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు ఉత్సవాల నందుఎలాంటిపొరబాట్లు జరగకుండా జాగ్రత్తగామీవిధులుని ర్వర్తించాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు, ఉత్సవాలు సందర్భంగా వైద్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు, అంబులెన్సులు, నైపుణ్యం కలిగిన డాక్టర్లను నియమించాలని %ఐవీనూ%ఆదేశించారు. డిపిఓ ఆధ్వర్యంలో కాణిపాక ఆలయ పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉండే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని డిపిఓను ఆదేశించారు. కాణిపాక నగరంలో మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలని,భక్తులకుసురక్షితమైన త్రాగునీరు అందజేయాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు ఆలయఉభయదారులతో మంచిసంబంధాలుకలిగిఉండాలని అధికారులు ఆదేశించారు, వినాయక చవితి 27వ తేదీన, రథోత్సవం సెప్టెంబర్ నెల మూడో తేదీన, సెప్టెంబర్ 13వ తేదీన పుష్ప పల్లకి, సెప్టెంబర్ 16వ తేదీన తెప్పోత్సవము కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో వస్తారని ఎలాంటి లోటుపాట్లు జరగకుండా జాగ్రత్తగా మీకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు, ఆర్టీసీ బస్సులు అధిక సంఖ్యలో నడపాలని ఆదేశించారు, జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయం నందు శాంతి భద్రతలు పరిరక్షించుటకు ప్రత్యేక డిఎస్పి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, హోంగార్డు ఏర్పాటుచేయడంజరుగుతుందని తెలిపారు దేవాలయం ప్రాంగణము, సూపద మండపం, కోనేరు, పార్కింగ్ బస్టాండు ,కళ్యాణ్ కట్ట, పటిష్టమైన భద్రత చర్యలు చేపడుతున్నామని ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంతర సంఘటనలు జరగకుండా, దేవస్థానం ఆధ్వర్యంలో సీసీటీవీలో ద్వారా నిరంతర పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా 24/7 కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఎక్కడెక్కడ ఏ స్థలాల్లో ఉన్నాయని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ఫ్లెక్సీలు, బార్ కిడ్స్ పటిష్టంగా ఉండాలని తెలిపారు, మా ఆధ్వర్యంలో రెండు డ్రోన్లు కెమెరాలు పనిచేస్తాయని, అలాగే ఆలయం ఆధ్వర్యంలో రెండు డ్రోన్ కెమెరాలు ఉండాలని తెలిపారు. భక్తాదుల ను అప్రమత్తంగా ఉండుటకు మైకు ద్వారా హెచ్చరికలు జారీ చేయుటకు ప్రత్యేక సౌకర్యాలు ఆలయం అధికారులు కల్పించాలని తెలిపారు. బ్రహ్మోత్సవములు సందర్భంగా దేవస్థాన పరిసర ప్రాంతాలలో పూర్తిస్థాయిలో మద్యపానం నిషేధించుట, మద్యం అమ్మకాలు నిషేధించుట, రాత్రి 8 గంటల పైబడి ఏ ఒక్క మద్య దుకాణాన్ని తెరవకుండా కలెక్టర్ దృష్టికి తీసుకుని పోయి మద్యం నియంత్రణను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎటువంటి అగ్ని ప్రమాదంలో జరగకుండా మంచి కండిషన్లో ఉన్న ఫైర్ ఇంజన్ ను సిద్ధం ఉంచుకోవాలనితెలిపారు. అనంతరం పత్రికా సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 27 నుండి 21 రోజులు అంగరంగ వైభవంగా, నభూతో నభవిష్యతి అన్న రీతిలో శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తుల సౌకర్యార్థం సమర్థవంతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. క్యూ లైన్ ను సమర్థవంతంగా నిర్వహించి ఉభయదారులు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా యాత్రకు వచ్చిన భక్తులకు సంతృప్తికర అనుభూతిని అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఆలయ సిబ్బందితో పాటు 20 ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గతంలో బ్రహ్మోత్సవ నిర్వహణలో అనుభవాలను నెమరు వేసుకుని సమస్యలను అధిగమించి సమర్థవంతమైన ఏర్పాట్లు పూర్తి చేయడానికి చర్యలు చేపడతామన్నారు. లక్షలాది భక్తులు నిర్భయంగా, నిశ్చింతగా కాణిపాక బ్రహ్మోత్సవాలకు వచ్చి వరసిద్ధి వినాయకుని దర్శించుకుని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. కాణిపాక ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ఉత్సవ ఉభయ దారుడు బుజ్జి నాయుడు, ఆర్డీవో శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వినాయక చవితి నిమజ్జనంలో

# ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలి

### ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన అతి భారీ విగ్రహాలు నిషేధం

**వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో జిల్లాలో సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ , ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ నిర్వాహకులు**

తిరుపతి, ఆగస్ట్ 05: వినాయక చవితి నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన అతి భారీ విగ్రహాలను నిషేదించాలని, వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా పకడ్బందీగా అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో సమన్వయంతో జిల్లాలో సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ కోరారు.

మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో రానున్న వరసిద్ధి వినాయక ఉత్సావాల నిర్వహణ, నిమజ్జనం కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ గారు ఎస్పి హర్షవర్ధన్, జెసి శుభం బన్సల్, తిరుపతి మునిసిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, డి.ఆర్.ఓ నరసింహులు, శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశ ప్రారంభలో శ్రీ వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్ మాట్లాడుతూ పలు అంశాలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వారు మాట్లాడుతూ పార్వతీ పుత్ర పర్యావరణ మిత్ర అనే కార్యక్రమం ద్వారా మట్టి వినాయకుల తయారీ మరియు వాటిని మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వినాయక సాగర్ నందు వినాయక విగ్రహాల నిమజ్జనం ప్రతిసారీ జరుగుతుందని, అలాగే చుట్టూ ప్రక్కల మూడు చెరువులలో కూడా చుట్టు ప్రక్కల ప్రాంతాల వారు నిమజ్జనం చేస్తారని, 3, 5 రోజులు, 9 రోజులు, 11 రోజులు లో నిమజ్జనం జరుగుతాయని, ఎక్కువ శాతం 3 రోజులకు నిమజ్జనం చేస్తారని, అన్ని శాఖలు సహకరించాలని కోరారు. 50 అడుగుల బారీ నాట్య వినాయకుని విగ్రహాన్ని వినాయక సాగర్ లో ఏర్పాటు చేయాలనీ కోరెరు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకుందామని అన్నారు. తిరుపతి నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ వారు టీటీడీ సహకార సమన్వయంతో వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని, అందరూ సహకరించాలని అన్నారు. తిరుపతి నగర వినాయక ఉత్సవ కమిటీ ప్రత్యేక శ్రద్ధతో మహోత్సవాలకు సహకారం అందిస్తున్న%శీ%దుకు సంతోషం అని అన్నారు. గజ ఈతగాళ్లు తగినంతమంది ఉండేలా చర్యలు తీసుకోవాలని అప్రమత్తంగా ఉండాలని మత్స్య శాఖా వారికి సూచించారు. మనమందరం బాధ్యతగా మట్టి వినాయకులను పూజించి పర్యావరణానికి మేలు కలిగేలా చూడాల్సి ఉంటుందని, లక్షల విగ్రహాలు పూజింప బడతాయని మట్టి వినాయకుల నిమజ్జనం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని వుండదని తెలిపారు. కోలాటం, భజన కార్యక్రమాలను టీటీడీ వారు ఏర్పాటు చేయాలని, ఆర్చిలు, పట్టణంలో పలు ప్రాంతాల్లో, డెకరేషన్ లైటింగ్, అరటి తోరణాలు ఏర్పాటు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లీచింగ్, శానిటేషన్, త్రాగు నీరు, స్టేజి, లైటింగ్ ఏర్పాట్లు, బ్యారికేడింగ్ పోలీస్ వారితో సమన్వయము చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ కు సూచించారు. నిమజ్జన కార్యక్రమం కొరకు నీటి నిల్వ తగినంత ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. వినాయక సాగర్, దామినేడు వద్ద నిమజ్జనంలో ఎలాంటి అపశృతులు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. తుడా నుండి షామియానా, టేబుల్ ఇతర ఏర్పాట్లు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. వినాయక చవితి సందర్భంగా ఎటువంటి బాణాసంచ పెల్చరాదని తెలిపారు. ఆర్టీసీ వారు బస్ ట్రాఫిక్ రూట్ సమన్వయం పోలీస్ వారితో చేసుకోవాలని సూచించారు. అంబులెన్స్ ల ఏర్పాటు, ప్రథమ చికిత్స ఏర్పాటు ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. ఏపీఎస్పీడిసిఎల్ వారు పవర్ కట్ లేకుండా చూడాలని, కరెంట్ తీగలు వేలాడుతుంటే వాటిని సరిచేయాలని, నిమజ్జన ప్రాంతంలో జనరేటర్ తదితర ఏర్పాట్లు ఉండాలని సూచించారు. అన్ని పట్టణాల్లో, మండలాల్లో కూడా పోలీస్, రెవెన్యూ, మండల అధికారులు, పంచాయితీ రాజ్, మునిసిపల్ అధికారులు సమన్వయంతో వినాయక విగ్రహ ఏర్పాట్లు, నిమజ్జన ఏర్పాట్లు సామరస్యంగా ప్రశాంతంగా సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వినాయక చవితి పండుగ వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, అధికారులు అప్రమత్తంగా బాధ్యతగా వ్యవహరించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు.

ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా ఉమ్మడి జిల్లాలోని హైదరాబాదు లాంటి మహా నగరం లో నిర్వహించే విధంగా మన రాష్ట్రంలోనే తిరుపతి లో కూడా అధికారులు మరియు తిరుపతి వరసిద్ది వినాయక మహోత్సవ కమిటి సమన్వయంతో ప్రతి ఏట ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లు ఉండాలని తెలిపారు.

ఎస్పీ మాట్లాడుతూ గత 20 ఏళ్లుగా వినాయక చవితి మహోత్సవం తిరుపతిలో వినాయక మహోత్సవ కమిటీ సహాయ సహకారాలతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా గతం కన్నా మెరుగ్గా వినాయక చవితి ఉత్సవాలు జరిగేల చూడాలని కోరారు. సింగిల్ విండో విధానంలో ఫైర్, విద్యుత్, పోలీస్, మునిసిపల్ తదితర అధికారులు ఒకే వేదిక లో కూర్చునేలా ఏర్పాటుతో పర్మిషన్లు త్వరితగతిన ఇచ్చేలా ఇవన్నీ విగ్రహాల ఏర్పాటుకు రెండు మూడు రోజులు ముందే ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండపాలలో భక్తి పాటలు మాత్రమే ప్లే చేయాల్సి ఉంటుందని, ఇతర పాటలు ఉండరాదని కోరారు. ఎలాంటి గొడవలు పడకుండా అందరూ ప్రశాంతంగా వినాయక మహోత్సవాలు జరిగేలా అందరూ సహకరించాలని, త్రాగి గొడవలు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, శ్రీకాళహస్తి, సూళ్ళురుపేట, గూడూరు ఆర్.డి.ఓ లు భానుప్రకాష్, కిరణ్మయి, రాఘవేంద్ర మీనా, అదనపు ఎస్పీ రవి మనోహరా చారీ, జిల్లా పంచాయితీ అధికారిని సుశీల దేవి, తిరుపతి వరసిద్ది వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాసులు, టి.టి.డి బోర్డు మరియు మహోత్సవ కమిటీ మెంబర్ భానుప్రకాష్ , తిరుపతి వరసిద్ది వినాయక మహోత్సవ కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ సి పురం ఉపాధి హామీ పథకంలో

# రూ. రెండు లక్షలు రికవరీ. జరిమానా: పిడి శ్రీనివాస ప్రసాద్

**ఆర్ సి పురంలో ముగ్గురు ఉపాధి సిబ్బందిపై సస్పెన్షన్ వేటు**




రామచంద్రపురం: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఇకనుండి అక్రమాలకు చెక్ పెట్టేందుకు ముఖ ఆధారిత హాజరు తీసుకునేలా ప్రభుత్వం నూతన సాంకేతిక విధానాన్ని తీసుకొచ్చిందని తిరుపతి డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 23 పంచాయతీలలో అక్టోబర్ 2024 నుండి మార్చి 2025 వరకు రూ.12,60,17,838 రూపాయలతో చేపట్టిన 1182 ఉపాధి హామీ ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించింది. ఉపాధి పనులు తనిఖీలలో సామాజిక తనిఖీ బృందం గుర్తించిన అక్రమాలను బహిరంగ సభలో డిఆర్పీలు చదివి వినిపించారు. సామాజిక తనిఖీ బృందం ఉపాధి హామీ పనుల కొలతలలో ఎక్కువ మొత్తంలో వ్యత్యాసం రావడంతో ఉపాధి సిబ్బందికి రూ.2 లక్షల 2 వేల రూపాయలు అవినీతి జరిగినట్లు నిర్ధారించారు. సంబంధిత ఉపాధి సిబ్బందికి రూ 1,50,000 జరిమానా, రూ. 52,669 రూపాయలు రికవరీ చేయాలని సిబ్బందిని పిడి ఆదేశాలు ఇచ్చారు . ఉపాధి సాంకేతిక సహాయకులు సుదర్శన్, బేర్ ఫుట్ ఇంజనీర్ రమేష్ జూనియర్ ఇంజనీర్ మమతలు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంగా సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఉపాధి సిబ్బంది ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా విధులు నిర్వహించి కూలీలకు పనులు కల్పించాలని కోరారు. ఆగస్టు 7వ తేదీ నుండి ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశం నుండే క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు పని ప్రగతిని ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. ఉపాధి హామీ పథకంలో మధ్యవర్తులు, కాంట్రాక్టర్ల ప్రేమయేయం ఉండరాదని, మస్టర్లు బోగస్ పేర్లు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరమ్మ, ఏపీడి టి చిన్న రెడ్డప్ప, డిఆర్డిఏ ఏపీడి ప్రభావతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రభాకర్ రెడ్డి, ఏఈఈ పి సురేంద్రబాబు, సోషల్ ఆడిట్ ఎస్టియం కోనయ్య, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ గణేష్ కుమార్, ఏపీవోలు సుజాత, హంస వేణి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## కందూరులో ర్యాలీ




సోమల ఆగస్టు05మనం న్యూస్:మేజర్ గ్రామపంచాయతీ కందూరు నందు వాట్సాప్ గవర్నన్స్ పై అవగాహన ర్యాలీని పంచాయతీ కార్యదర్శి జయశంకర్ ఆద్వర్యంలో మంగళ వారం నిర్వహించారు. గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది ప్రజా ప్రతినిధులతో కలసి వీధుల్లో ర్యాలీ చేశారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను కార్యక్రమాలకు వెళ్లకుండానే మొబైల్ ఫోన్ ద్వారా చేసుకోవచ్చని నినాదాలు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ వీఆర్వో సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇన్స్పెక్టర్ సుమన్ ప్రియ పై విచారణ



బంగారుపాలెం ఆగస్టు 4 మనం న్యూస్ ముగిలేశ్వర స్వామి ఆలయంలో గతంలో మూడు నెలలకు ముందు అవకతవ జరిగిన ఇన్స్పెక్టర్ సుమన్ ప్రియ విచారణ జరిపించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా వారికి తెలియజేయునది 30-5-2025 వతేదీన శ్రీ స్వయంభు మొగిలీశ్వర స్వామి దేవస్థానము నందు హుండీ లెక్కింపులో చిత్తూరు దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ శ్రీమతి సుమనప్రియ చేసిన నగదు అవకతవకలపై వచ్చిన అభియోగాలకు మంగళవారం అన్నమయ్య జిల్లా, జిల్లా దేవాదాయశాఖ అధికారి సి.విశ్వనాద్ వారు విచారణ నిమిత్తం పైతెలిపిన విషయము గురించి పిటిషన్ ఇచ్చిన వారిని పిలిచి విచారణ చేపట్టుటకు వచ్చియున్నారు.పిటిషన్ పెట్టిన పిటిషన్ దారులను మీకు హుండీ లెక్కింపు సమయమున డ్రెస్ కోడ్ గురించి ఇఓ గాని ఇన్స్పెక్టర్ గాని తెలిపినారా, అటెండెన్స్ షీట్ లో సంతకం తీసుకున్నారా అనుమానాస్పదంగా రూ13000/ ఇన్స్పెక్టర్ నగదు అపహరన చేసినారా లేదా, పోలీసు సిబ్బంది హుండీ లెక్కింపునకు కాపలాదారునిగా పాల్గొన్నారా లేదా,నగదు అపహరన చేసిన విషయమును పై అధికారులకు తెలిపినారా లేదా, ఇన్స్పెక్టర్ చేసిన పనికి డిపార్ట్మెంట్ కు , దేవాలయమునకు చెడ్డ పేరు వచ్చిందా లేదా అన్న విషయంపై ఈరోజు %వఅనబఅతీఎ% జరిగినది. ఈరోజు జరిగిన %వఅనబఅతీఎ% లో పిటిషన్ దారు వద్ద నుండి స్టేట్ మెంట్ రికార్డు చేసుకొన్నారు. ఇందులో పాల్గొన్నవారు ప్రసాద్ నాయుడు ,ధనంజయులు నాయుడు , విజయలక్ష్మి ,చేర్మన్ కుమారుడు ధానేష్ తదితరులు పాల్గొన్నారు ఇట్లు. కార్యనిర్వహణాధికారి

# సి ఆర్ కండ్రిగ వినాయక స్వామి దేవాలయాన్ని సందర్శించిన నారాయణస్వామి



వెదురు కుప్పం. మనం న్యూస్ ఆగస్టు 5: వెదురు కుప్పం మండలం సి ఆర్ కండ్రిగ లో వెలసి ఉన్న శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయాన్ని మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి సందర్శించారు. అదేవిధంగా నారాయణస్వామి మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఎక్కడలేని విధంగా ఈ దేవాలయాన్ని నిర్మిస్తున్న ఆలయ ధర్మకర్త రామయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో ఎండోమెంట్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. దీప నైవిద్యం అనేది ప్రతి గ్రామంలోనూ ప్రతి దేవాలయాల్లోనూ చేయాలి అంతేకాకుండా విద్య అనేది చాలా ముఖ్యం మన ప్రభుత్వంలో ఇంగ్లీష్ మీడియం పెట్టాము ప్రతి గ్రామంలోనూ నాడు నేడు కింద ప్రతి స్కూల్ ని ప్రతి గ్రామంలో మన ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చేశాము ఏ ప్రభుత్వం చేయలేని విధంగా మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రూప రేఖలను మార్చాము ఎంత ఆస్తులున్న అంతస్తులున్న ఎంత డబ్బు ఉన్నా విద్య అనేది చాలా అవసరం దాన్ని ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యకి విలువ లేకుండా వ్యవహరిస్తున్నారు. ఆలయ ధర్మకర్త రామయ్య మాట్లాడుతూ ఎంతోమంది పాలకులు వచ్చిన ప్రభుత్వాలు మారినా మా గ్రామం అభివృద్ధిలో వెనకబడేది జగనన్న సేమ్ అయ్యాక అప్పటి ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మా గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ చూసుకున్నారు. పాలు అభివృద్ధి పనులతో పాటు ఆలయ నిర్మాణానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామమస్తులు సహకారంతో దాతల సహాయం కూడా పెద్ద ఎత్తున దోహ దపడింది. ఈ స్థాయిలో ఆలయ నిర్మాణం జరుగు తుందని ఊహించలేదు. మా గ్రామస్తులు తరఫున మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, తెలియజేసుకుంట ున్నాము. మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి రుణపడి ఉంటాము. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి సుకుమార్, గంగాధర నెల్లూరు నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు రాధిక, మాజీ జెడ్పిటిసి బండి గోవర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు చిరంజీవి రెడ్డి, సర్పంచ్ పుష్ప శివాజీ, బొమ్మయ్యపల్లి సర్పంచ్ చెక్క గోవిందయ్య, ఎంపీటీసీ విజయభాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నాగరాజు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు భీమాశంకర్ రెడ్డి, పెద్దిరెడ్డి, బొజ్జ రెడ్డి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, వాసు, చంగల్ రాయలు, వెంకటాచలం, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేద్దాం

తంబళ్లపల్లె మనం న్యూస్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాదవ్ ఈ నెల 10న రాయచోటి పర్యటనను విజయవంతం చేద్దామని జిల్లా బీజేపి అధ్యక్షుడు సాయిలోకేష్ పిలుపునిచ్చారు. మంగళవారం తంబళ్లపల్లెలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించి పర్యటనకు సంబందించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపి బలోపేతమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 10న రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ రాయచోటికి వస్తున్న సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి బీజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపి మండలాధ్యక్షుడు రమణ, మాజీ మండలాధ్యకుడు బాస్కరరెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ శంకరెడ్డి మర్యాలు లక్ష్మయ్య రాఘవరెడ్డి, రమణారెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మనం వార్తకు స్పందన...!


చంద్రగిరి అభివృద్ధి అంటే ఇదేనా...!

ప్రశ్నించిన వైకాపా నాయకుడు ఎస్. మస్తాన్

చంద్రగిరి ఆగస్టు 5 మనం న్యూస్ : చంద్రగిరి అభివృద్ధి అంటే ఇదేనా...! జూలై 13, ఆదివారం మనం దినపత్రికలో వచ్చిన కథనంపై స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు ప్రజా ప్రతినిధులు, పంచాయతీ అధికారులు స్పందించారు. ఈ మేరకు మంగళవారం చంద్రగిరి గ్రామ సర్పంచ్ ముద్ది కుప్పం రూప రామ్మూర్తి చొరవతో టవర్ క్లాక్ కోడలి నుండి ప్రధాన రహదారి చంద్రగిరి ప్రాంతీయ ఏరియా ఆసుపత్రి, విద్యుత్ కార్యాలయం, శ్రీ కోదండ రామస్వామి ఆలయం, వారపు సంత వెళ్లే రోడ్డు కాలవపై విరిగిన ఇనుప గ్రిల్ తీసి నూతన ఇనుప గ్రిల్ ను పంచాయతీ అధికారులు కాలవపై వేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.




## కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలి.





తిరుపతి పట్టణంలో మంగళవారం ప్రమాదం లో మరణించిన కార్మికుడి కుటుంబాన్ని ఆదుకోవాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్. డి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ మంగళం రోడ్డు లోని మెడిగో హాస్పిటల్ వీధిలో లిఫ్ట్ పని చేస్తూ గొలుసు తెగి దారం మెడకు చుట్టుకొని ఐదు అంతస్తుల నుండి బయటకు జారిపడి అనంతపురం జిల్లా కు చెందిన ఎస్. జాఫర్ ( 35) చనిపోవడం జరిగిందని, తగిన జాగ్రత్త లు తీసుకోకపోవడం వలనే కార్మికుడు మృతి చెందారని తెలిపారు. తక్షణమే మృతి చెందిన కార్మికుడి కుటుంబాన్ని బిల్డింగ్ యజమాని ఆదుకోవాలని లేని రేపు ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని, మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిన్న,నగర అధ్యక్ష, కార్యదర్శులు దాసు, శ్రీరాములు, నాయకులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన చంద్రబాబుతోనే సాధ్యం

**కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి కి సమప్రాధాన్యత**

**రామారావుకాలనీలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా**





మదనపల్లి, ఆగస్టు 5,మనం న్యూస్: పాలకులు బాధ్యతాయుతంగా పాలన అందిస్తే అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు సకాలంలో అందించి రాష్ట్రం పురోగతి చెందుతుందని చెప్పడానికి చంద్రబాబు పాలన నిదర్శనమని ఎమ్మెల్యే షాజహాన్ భాషా పేర్కొన్నారు.. మంగళవారం రామారావు కాలనీ నాలుగో వార్డ్ పరిధిలో జాఫరున్నిసా, రెడ్డి ప్రసాద్ ల ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే షాజహాన్ భాషా పాల్గొన్నారు, నిరుపేదలు ఎక్కువగా నివాసం ఉంటున్న రామారావు కాలనీ ప్రాంతంలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ఏడాదిపాలన లో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తూ కరపత్రాలను పంచిపెట్టారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారం కోసం అధికారులకు ఆదేశించారు. డ్రైనేజీలు మరమ్మతులు, సిసి రోడ్లు నిర్మాణం తాగునీటి సమస్యలు ఎక్కువగా ఎమ్మెల్యే దృష్టికి రాగా వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వితంతు పెన్షన్లు అందించి మహిళలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని పెద్ద ఎత్తున వార్డు బాటలో మహిళలు ఎమ్మెల్యే ముందే ప్రశంసించారు... పెన్షన్లు అందుకుంటున్న మహిళలు చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే తో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. వార్డ్ లో నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పాలకులు బాధ్యతాయుతంగా పాలన అందిస్తే రాష్ట్రం పురోభివృద్ధి సాధిస్తుందని చెప్పడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనే నిదర్శనమని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో గాడి తప్పిన పాలనను సరిచేసి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ఒక్కొక్కటిగా ఏడాదిలోపే అందించి సంక్షేమానికి తెలుగుదేశం పెద్దపీట వేస్తుందని రుజువు చేశారని అన్నారు. రాష్ట్రం వదిలి తరలిపోయిన పరిశ్రమలను తిరిగి రాష్ట్రానికి రప్పించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పన చెకూర్చేందుకు యువనేత లోకేష్ బాబు తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు.. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతి బిడ్డకు 13 వేల రూపాయలు తల్లుల అకౌంట్లో జమ చేసి బిడ్డల చదువుకు భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన భారతదేశంలోనే ఆదర్శంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున బాబు, సహదేవ నాయుడు, జాన్ బాబు, మల్లికార్జున నాయుడు, గౌస్ ఆసం, జెసిబి వేణు, మాజీ కౌన్సిలర్ రాధమ్మ, పులి మహాలక్ష్మి, మెప్మా సి ఓ భాను ప్రకాష్, ఆర్పీలు శ్రావణి, అలివేలు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి:



తంబళ్లపల్లి మనం న్యూస్: తంబళ్లపల్లె మండలోని ఏటిగడ్డ గ్రామంలో జిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారిణి శ్రీమతి లక్ష్మీ ప్రసన్న గారి అదక్ష్యతన %యా% రైతులకు శిక్షణా మరియు అవగహన సదస్సు ఏర్పాటు చేయడమినది. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా జిల్లా సూక్ష్మ నీటి సాగు అధికారిణి శ్రీమతి %క% లక్ష్మీ ప్రసన్న గారు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంనకు జిల్లా వ్యాప్తంగ 14000 హెక్టారు లలో మైక్రో ఇరిగేషన్ అమలుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందని తెలియచేసారు అదేవిధంగా సాగునీటి సద్వినియోగానికి డ్రిప్ ఇరిగేషన్ చక్కటి మార్గాలు అని 5 ఎకరముల లోపల విస్తీర్ణం కలిగిన %జా డూ% రైతులకు 100% రాయితీ కలదని , ఇతర %జా,దీజ% రైతులకు 90% రాయితీ కలదని, 10 ఏకారముల విస్తీర్ణం కలిగిన అన్ని వర్గాల రైతులకు 90 % రాయితీ కలదని , రైతులు రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని డ్రిప్ ఇరిగేషన్ ఇరిగేషన్ అవసరము ఉన్న రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రాల లో ఆధార్ %శవతీశీఞ% కాపీ , భూమి పాసుపుస్తకం, ఆన్లైన్ 1%ఎ% తో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలియచేసారు. అనంతరం %+%. మనోహార్ రెడ్డి గారి పొలం లో విక్రయనంత్ర సేవలు (%యూ%) కార్యక్రమం ఏర్పాటు చేయడమినది ఈ కార్యక్రమంలో భాగంగా మైక్రో ఇరిగేషన్ పరికరాల నిర్వహణ, నీటి, ఎరువుల యాజమాన్యం పై అవగాహన కల్పించారు.

మైక్రో ఇరిగేషన్ పద్ధతులు అవలంబించి సాగు ఖర్చుల తగ్గించుకొని, నాణ్యమైన అధిక దిగుబడులు పొంది నికరదాయం పొందాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో %వీ×ణజ% హరి నారాయణ,%వీ×యా% వెన్నెల, %వీఱ% కంపెనీల సిబ్బంది హాజరయ్యారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కూటమి విఫలం

**11న విద్యుత్ కార్యాలయాల ముట్టడి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు**




శ్రీకాళహస్తి, ఆగస్టు 5, మనం న్యూస్: గత ప్రభుత్వానికి కన్నా మించిన పాలనను రాష్ట్ర ప్రజలకు అందిస్తామంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు విమర్శించారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సూపర్ సిక్స్ హామీల అమల్లో చంద్రబాబు ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాలల విలీన ప్రక్రియపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా విముక్తి లేదన్నారు. జిల్లావ్యాప్తంగా 44 పాఠశాలలకు విలీనం నుంచి విముక్తి కల్పిస్తామంటూ కలెక్టర్ చెప్తున్నా ఆచరణ మరో విధంగా ఉందని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఒక్క రూపాయి కూడా ప్రజలపై విద్యుత్ భారాలు మోపనంటూనే రూ.12.77 వేల కోట్ల వడ్డనకు దిగిందంటూ కూటమి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా ఈ నెల 11వ తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు వామపక్షాలు పిలుపునిచ్చాయని వివరించారు. విద్యుత్ కార్యాల వద్ద జరిగే నిరసనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. తిరుపతి శెట్టిపల్లి భూ సమస్యను క్యాబినెట్లో చర్చించి తుడాకు అప్పగించాలని డిమాండ్ చేశారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా పోర్టబులిటీ పేరిట 65 వేల రేషన్ కార్డులకు చౌక బియ్యం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పౌరసరఫరాల వ్యవస్థ పైన కూటమికున్న సవతి ప్రేమే ఇందుకు కారణమన్నారు. జిల్లావ్యాప్తంగా ముగ్గురంటే ముగ్గురే సివిల్ సప్లై డీటీలు ఉన్నారంటే ఆ వ్యవస్థ పైన చంద్రబాబు ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుందని దుయ్యబట్టారు. జిల్లాలోని మామిడి రైతులకు కిలో రూ. 8 చెల్లించేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. టూరిజం కారిడార్ పేరిట కోస్తా తీర ప్రాంతాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టకుండా కాపాడాలని కోరారు. టూరిజం అభివృద్ధిని ఆ శాఖే చేపట్టాలని సూచించారు. కోస్తా ప్రాంతాలను కార్పొరేట్లకు అప్పజెబితే మత్స్యకారుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారవుతుందనీ, ప్రభుత్వం భూసేకరణ కార్యక్రమాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇంటి పట్టాల కోసం ధర్నా



పుత్తూరు మండలం తడుకు పంచాయతీలోని వేంకటేశ్వర దాసరి ఇండ్లకు ఇంటి పట్టాలు ఇవ్వాలని 05/08/2025 వ తేదీన పుత్తూరు తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా జరిగినది.ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై. నందయ్య మాట్లాడుతూ,2018 నుండి తడుకు లెక్క దాకలలో సర్వే నంబరు 6/2 లో చెట్టు,పుట్ట కొట్టుకొని గుట్ట చదును చేసుకొని దాసరి కులస్తులు ఇండ్లు వేసుకొని నివసిస్తున్నారు.అనేకసార్లు అధికారులు చుట్టూ తిరిగి అర్జీలు ఇచ్చిన ఫలితం లేదు.ఇకనైనా ప్రభుత్వం ఇంటి స్థలాలు లేనివారికి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు.తరువాత పుత్తూరు తహసీల్దార్ జి.వెంకటేశ్వర్లు గారికి వినతి పత్రం ఇవ్వడమైనది.తహసీల్దార్ గారు స్పందించి,అర్హులైన వారిని పరిశీలించి తప్పకుండా ఇంటి స్థలాలు ఇస్తాము అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కె.యశోద,టి.ఉష,కె.మురళీ, టీ.మురగయ్య,యం.కృష్ణమ్మ,శసమ్మ,చందు,రావులమ్మ తది తరులు పాల్గొన్నారు.

## ఎస్వీసిఈ అధ్యాపకునికి జేఎన్టీయూ డాక్టరేట్ ప్రధానం



తిరుపతి : స్థానిక కరకంబాడి రోడ్ లోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న నెల్లూరుకు చెందిన షేక్ అల్లాబక్షుకు జేఎన్టీయూ అనంతపూర్ డాక్టరేట్ ప్రధానం చేసింది.డాక్టర్ అల్లాబక్షు "డీప్ లర్నింగ్ బేస్డ్ ఆబ్జెక్ట్ డిటెక్షన్ అప్రోచెస్ ఫర్ అన్వెస్సింగ్ అనాలమీ ఐడెంటిఫికేషన్ ఇన్ పెడస్ట్రియన్ వేవ్స్ అనే అంశం మీద పరిశోధన చేసినందుకు జేఎన్టీయూఏ డాక్టరేట్ ప్రధానం చేసింది. ఈయన నెల్లూరులోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలోని ప్రొఫెసర్ డాక్టర్ మహబూబ్ బాషా పర్యవేక్షణలో తన పీహెచ్డీ ని పూర్తి చేశారు. ఈయన పరిశోధన వ్యాసాలు ప్రముఖ జనరల్ స్ అయిన విల్లీస్, స్కోపస్ మరియు ఐ ఈఈఈ కాన్ఫరెన్స్ లలో ప్రచురించడం విశేషం. డాక్టరేట్ అందుకున్న శుభ సందర్భంగా ఎస్ వి సి ఈ కళాశాల అధ్యాపకులు, మిత్రుల బృందం ప్రత్యేకంగా డాక్టర్ అల్లా బక్షును అభినందించారు .కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి డాక్టరేట్ సాధించినందుకు ప్రశంసిస్తూ భవిష్యత్తులో బోధనా రంగంలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

## డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షాఫలితాలలో కుప్పం డిగ్రీకళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ



కుప్పం ఆగస్టు5 మనం న్యూస్: ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమప్రతిభ కనబరిచారని కళాశాల చైర్ పర్సన్ శాంతానాగరాజ్ తెలిపారు. బీకాం సి ఏ నందుహరిష్ -9.35 ,బి సి ఏ నందు బిఎస్సీ సి ఎస్ నందు పూర్ణిమా 8.45 ,బి బి ఏ నందుసింధూ - 8.40 , బిఎస్సీ నందు పళని 6.80,మార్కులతో కళాశాలలోమొదటిస్థానంలోర్యాంకులుసాధించారని తెలిపారు. ఈ అత్యుత్తమ ఫలితాలను సాధించినవిద్యార్థిని విద్యార్థులను కళాశాల ఛైర్ పర్సన్ శాంతానాగరాజ్ వైస్ ఛైర్మెన్ సాగర్ రాజ్ ప్రిన్సిపాల్ సుధారాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియువిద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు జీలగ గింజలు పంపిణీ



ఏర్పేడు ఆగస్టు 05 మనం న్యూస్:ఏర్పేడు మండలం మేర్లపాక గ్రామంలోని రైతు భరోసా కేంద్రం నందు రైతులకు రైతు వారి పాస పుస్తకాలు ద్వారా రైతులకు జీలగలు పంపిణీ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ఆయకట్టు ప్రెసిడెంట్ నరసింహులు నాయుడు పురుషోత్తం నాయుడు రవి రెడ్డి గురువారెడ్డి రామచంద్రయ్య యాదవ్ చింత ఎల్లయ్య యాదవ్ రవీంద్ర నాయుడు భాస్కర్ నాయుడు గోపాల్ రెడ్డి ఎల్లయ్య కేకే రమణ తెలుగుదేశం కార్యకర్తలు గ్రామంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సీఎం చంద్రబాబును కలిసిన హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్



మదనపల్లి, ఆగస్టు 5, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముస్లిం మైనార్టీ వర్గాల పక్షపాతి నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్‌తో కలిసి రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు పఠాన్ ఖాదర్ ఖాన్ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పఠాన్ ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమం మరియు అభివృద్ధి అనే రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నాయని, ముస్లిం మైనార్టీ వర్గాల కోసం ప్రత్యేక శ్రద్ధతో అధిక నిధులు కేటాయించడంలో నారా చంద్రబాబు నాయుడి చొరవ ప్రశంసనీయమని అన్నారు. ముఖ్యంగా పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం లక్ష రూపాయల రాయితీ ఇవ్వడం, అలాగే ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లే హజ్ యాత్రికుల కోసం విజయవాడలో ఎంబార్కేషన్ పాయింట్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఆమోదం పొందడం హర్షణీయమైన విషయమని పేర్కొన్నారు. ఈ చర్యలన్నీ మైనార్టీ వర్గాలు గమనించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం మైనార్టీ విభాగం నాయకులు మరియు హజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రెండు వేరువేరు ప్రమాదాలలో నలుగురు మృతి.

చంద్రగిరి, ఆగస్టు 5 మనం న్యూస్: పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారి చంద్రగిరి మండలంలో జరిగిన రెండు వేరువేరు ప్రమాదాలలో నలుగురు వ్యక్తులు మృతి చెందారు. ఎస్ఐ అనిత తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తమ సమీప బంధువు దహనక్రియలకు హాజరై బంగారుపాళ్యం మండలం తంబుగాని పల్లె నుండి గడ్డం హరీష్ నాయుడు (27), తన స్నేహితుడు పరంధామ (35) తో కలిసి తంబుగాని పల్లె నుండి ద్విచక్ర వాహనంలో తిరుపతికి బయలుదేరినారు. చంద్రగిరి మండలం పనపాకం ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో వస్తుండగా తిరుపతి నుండి చిత్తూరు వైపు వెళుతున్న లారీ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొనడంతో ద్విచక్ర వాహనంలో వస్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఇదిలా ఉండగా యుఎస్ఎ లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్న కందుల లేమ (32) తమ సమీప బంధువు వివాహానికి హాజరు కావడానికి తన భర్త పి.రాజేష్ (34)తో యూఎస్ఎ నుండి బెంగళూరుకు చేరుకుని బెంగుళూరు నుండి 04.08.25 వ తేదీ రాత్రి క్యాబ్లో తిరుపతికి బయలుదేరినారు. ఐతేపల్లి క్యాండార్ స్కూల్ సమీపంలో వస్తుండగా పక్కనే ఉన్న కల్వర్టును డ్రైవర్ ఢీకొనడంతో కారు డ్రైవర్ రాజేష్ (40) అక్కడికక్కడే మృతిచెందగా గాయాలైన లేమ, భర్త కార్తీక్ ను స్థానికులు 108 వాహనంలో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. రుయా ఆసుపత్రికి చేరుకోగానే డాక్టర్లు పరిశీలించి లేమ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గాయాలైన కార్తీక్ తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గడ్డం హరీష్ నాయుడు తల్లి గడ్డం సౌదామని, లేమ తండ్రి నరసింహనాయుడు ఫిర్యాదుల మేరకు ఎస్సై అనిత మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం ఎస్ వి వైద్య కళాశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కన్నుల పండుగగా ధనుకొండ గంగమ్మ

### ఆరాధనోత్సవములు



పూతలపట్టు ఆగస్టు 5(మనం న్యూస్,) పూతలపట్టు మండలం చౌడేపల్లి లో వెలసి ఉన్న ధనకొండ గంగమ్మ ఆరాధన ఉత్సవములు కన్నుల పండుగగా మంగళవారంతో ముగిశాయి. రెండు రోజులపాటు ఉత్సవాలు జరిగాయి. అమ్మవారికి పొంగల్లు పెట్టి తమ మొక్కలు తీర్చుకున్నారు.సోమవారం రాత్రి ప్రత్యేక పూలతో విద్యుత్ అలంకరణలతో పుష్ప పల్లకి తయారుచేసి ధనకొండ గంగమ్మను పుష్ప పల్లకిలో ప్రతిష్టించి ఊరేగింపుగా గల్లాపురం. అగ్రహారం. పాటూరు. పేట మిట్ట. మొరవ పాటూరు. బీసీ కాలనీ. దిగు చౌడేపల్లి మీదుగా ఎగు చౌడేపల్లికి మేళ తాళాలు. వాయిద్య బృందాలు.చెక్కల భజనలు. కోలాటాలు. పిల్లనగ్రోవులు. పంబల కొమ్ములు. నడుమ కన్నుల పండుగగా అమ్మవారిని ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు రెండు రోజులు పాటు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.

## మున్సిపాలిటీ 25 వార్డులో త్రాగునీరు సమస్య పరిష్కరించిన కార్యక్రమం



కుప్పం ఆగస్టు 5 మనం న్యూస్: కుప్పం మున్సిపల్ సంబంధించి లక్ష్మీపురంలో తాగు నీటి సమస్యతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో, సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ప్రత్యేక చొరవతో నీటి పైపులు బిగించి నీటి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు సీఎం చంద్రబాబుతో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆ కుటుంబం పనిచేస్తుందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో 25 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లోకేష్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్టలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గువ్వల రమేష్ రెడ్డి





చౌడేపల్లి ఆగస్టు 5 మనం న్యూస్: కడప జిల్లా ఒంటిమిట్టలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు సంస్థ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పుంగనూరు నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్ర రెడ్డిల తో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అక్కడి ప్రజలకు వివరించారు అనంతరం ఒంటిమిట్ట నందు గల కోదండరామస్వామి దర్శనం చేసుకున్నారు ఎన్నికల కార్యక్రమంలో మండల నాయకులు గిరిరాజు సుబ్రహ్మణ్యం రాజు నాయకులు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టంపై అవగాహన



చౌడేపల్లి ఆగస్టు 5 మనం న్యూస్: సమాచార హక్కు చట్టంపై 2005 ఎంపీడీవో లీలా మాధవి అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు మంగళవారం స్థానిక మండల పరిపాలన భవనంలోని ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాలు నందు కార్యక్రమాన్ని నిర్వహించారు సామాన్య ప్రజలకు కావలసిన ప్రభుత్వ పథకములు వివరములు సమాచార హక్కు చట్ట ప్రకారం అడిగితే 30 రోజులు లోపల సంబంధిత అధికారులు ఇవ్వాలన్నారు అనంతరం సమాచార హక్కు చట్టం 2005 గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ షబ్బీర్ అహ్మద్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ శిరీష.



బంగారుపాళ్యం ఆగస్టు 5. మనం న్యూస్: బంగారుపాళ్యం మండలం ప్రభుత్వ ఆసుపత్రి నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మంగళవారం నిర్వహించడం జరిగింది.బిడ్డ పుట్టిన నెలలోపే తల్లిపాలు బిడ్డకు అలవాటు చేయాలని, ఆవు పాలు లాంటివి వాడటం కన్నా తల్లిపాలు వాడడం ఎంతో శ్రేష్ఠమని తెలిపారు.బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలని, తల్లిపాలు తప్ప వేరే తేనె లాంటివి కానీ ఇవ్వకూడదని తెలిపారు.వీటి వలన తల్లికి క్యాన్సర్ రాకుండా ఉండే ప్రమాదం ఉందని వీటి వలన బిడ్డకు విరోచనాలు లాంటివి రాకుండా డాక్టర్ శిరీష తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు జస్వంత్, స్వరూప్ కుమార్, విజయ కుమారి, రాగ భావన, శాలిని, హెడ్నర్స్ సుమతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



**జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన నందలూరు గ్రామ విఆర్ఓ జగదీష్‌ను సన్మానించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

## విద్యార్థినీ విద్యార్థులు పాఠ్యాంశాలపైనే కాకుండా క్రీడల పైన కూడా దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి, ఆగస్టు 05,మనం న్యూస్: బాక్సింగ్ విభాగంలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించిన నందలూరు గ్రామ విఆర్ఓ జగదీష్ ను సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... బాక్సింగ్ విభాగంలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు పొందిన ఎం.జగదీష్ క్రీడలలో ఎంతోమందికి ఆదర్శప్రాయమన్నారు. అన్నమయ్య జిల్లా యువత జగదీష్ ను ఆదర్శంగా తీసుకొని అన్ని రకాల క్రీడలలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. వీఆర్వో జగదీష్ జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు పొందేలా శిక్షణ ఇచ్చిన ఆయన కోచ్ ఆనంద్ ను కూడా ఈ సందర్భంగా సన్మానించి, మరింత మంది క్రీడాకారులను ఈ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు.

## దౌర్జన్యంగా మామిడి మొక్కలు నరికివేత



ఎస్ ఆర్ పురం ఆగస్టు 5 మనం న్యూస్... మండలంలోని వి వి పురం హరిజనవాడలో టీ గోవిందమ్మ లేట్ దొరస్వామి నాకు మా గ్రామంలో పక్కన కొత్తపల్లి రెవెన్యూ గ్రామం లోని గుట్ట పరుబోకు 50 సంవత్సరాలు గా అనుభవంలో ఉన్నాము సర్వే నంబర్ 134 విస్తీర్ణం 0.80 సెంట్లు ఆ భూమిని అనుభవంలో చదును కోసు కొని, రాళ్ళు, ముళ్ళ కంపలు కొట్టి చదును చేసుకొని, 2023 సంవత్సము లో మామిడి మొక్కలు పెట్టినాము. ఇన్ని సంవత్సరాలుగా మామిడి మొక్కలు బాగా పెద్ద చెట్లు పెరగడం జరిగింది. కావున పక్కన భూమి ఉన్న కొత్తపల్లి మెట్ట గ్రామస్తుడు గంభీరం తండ్రి కృష్ణయ్య, మరియు టీ వెంకటేష్ గోవిందయ్య మా పొలం దగ్గరకు వచ్చి మామిడి మొక్కలను దౌర్జన్యంగా నరికి వేయడం జరిగింది. అది మా భూమి నువ్వు ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని మాపై దౌర్జన్యంగా వచ్చి మమ్మల్ని చంపేస్తాం బెదిరించడం జరిగింది . ఎస్ఆర్ పురం పోలీస్ సిబ్బంది వివిపురం హరిజనవాడలో గోవిందమ్మ భూమిని సందర్శించి మామిడి మొక్కలను అక్రమంగా నరికిన వాళ్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీస్ సిబ్బంది తెలిపారు..

## విద్యార్థులు సైబర్ నేరాలు

### బాల్యవివాహాలు పోక్సో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎస్ఐ లోకేష్



పీలేరు ఆగస్టు 5 మనం న్యూస్: పీలేరు శ్రీ మేధా జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకుసైబర్ నేరాలు పోక్సో చట్టాలు బాల్య వివాహాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులందరూ సైబర్ నేరాలు పట్ల ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు రోడ్డు ప్రమాదాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి మీ పరిధిలోని జరిగే ఇలాంటి కార్యక్రమాలపై వ్యతిరేకించాలని సైబర్ క్రైమ్ నేరాలలో చిక్కుకొని వాటి వల్ల వచ్చే అనర్థాలు తెలుసుకోకుండా జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తల్లితండ్రులు ప్రతి విద్యార్థిని వారి ప్రవర్తనను స్నేహితుల అలవాట్లను గమనిస్తుండాలని కళాశాలలో లెక్చరర్లు కూడా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వారికి మార్గ నిర్దేశం చేయాలని ఎటువంటి చెడు అలవాట్లకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత కళాశాలలో లెక్చరలది ఇంటిదగ్గర కుటుంబ సభ్యులందని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క వాహనదారుడు పైన ఉంటుందని మద్యం సేవించి వాహనాలు నడపడం అతివేగం హెల్మెట్లు సీట్ బెల్ట్ లు సరైన పత్రాలు కలిగి ఉండి వాహనాలను సురక్షితంగా నడపాలని ఈ జాగ్రత్తలన్నీ విద్యార్థులు దృష్టిలో పెట్టుకోవాలని అర్బన్ ఎస్ఐ లోకేష్ విద్యార్థులకు అవగాహన కల్పించాడు.

## బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో ఎంపీడీఓ ఆఫీస్ నందు సర్వసభ్య సమావేశం




తిరుపతి జిల్లా బుచ్చినాయుడుకండ్రిగ మండలంలో ఎంపీడీఓ ఆఫీస్ నందు సర్వసభ్య సమావేశంను స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశం లో అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు.మ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం తో నియోజకవర్గంలోని 7మండలాలకు చెందిన 29653 మంది రైతులకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు క్రింద రూ.20.38 కోట్లుఅంజూరు అయింది తెలిపారు.ఈ మేరకు మండలాల వారీగా అన్నదాత సుఖీభవ పథకం లబ్దిదారులు సంఖ్య, వారి ఖాతాల్లో జమ అయ్యే మొత్తను వివరించారు. ఖాతాలోకి జమ.ఇంక ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు ఉంటే వారు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు. టోల్ ఫ్రీ నెంబర్ టోల్ ఫ్రీ నెంబర్ 155251. రైతులకు అందుబాటులో ఉంటుంది ఈ నెంబర్. సుఖీభవ పథకం అందని లబ్ధిదారులు నెంబర్ కాల్ చేసి కారణాలు తెలుసుకోవచ్చును అన్నారు.అన్న దాత సుఖీభవ పథకం అమలు ద్వారా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వంగా మారిందని రైతులకు సబ్సిడీ ద్వారా పరికరాలు పనిముట్లు కూడా అందిస్తున్నది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అని చెప్పానుఈ నెల 15 నుండి మహిళలకు ఉచిత బస్సు మహిళా శక్తి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రకటించారు. దీనితో సూపర్ సిక్స్ పథకాలు అమలు పూర్తి అవుతుందని అన్నారు. అంతకు ముందు పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్ ను పరిశీలించిన అనంతరం రైతులు ఏర్పాటు చేసిన కూరగాయల స్టాల్ అధికారులుతో కలిసి పరిశీలించారు.

# ప్రవచనాలకు అనుమతి లేదా పరమేశా!

**అంజూరు తారక శ్రీనివాసులు**

శ్రీకాళహస్తి, ఆగస్టు5, మనం న్యూస్:పుణ్యక్షేత్రమైన దక్షిణ కైలాస క్షేత్రంలో నిత్యం ఆధ్యాత్మిక ప్రవచనాలతో ధార్మిక ప్రసంగాలతో ముక్తి మార్గాన్ని సూచించాల్సిన చోట ఆధ్యాత్మిక ప్రవచనాలకు శ్రీకాళహస్తి దేవస్థానం అనుమతులు ఇవ్వకపోవడం అత్యంత శోచనీయమని దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు అన్నారు.నిత్యం భక్త జనాన్ని ఆధ్యాత్మిక చింతనలో మోక్ష మార్గం పొందే విధంగా భగవద్గీత, రామాయణం,భాగవతం,శివపురాణం వంటి ఇతిహాసాలు శ్రావణం ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకొచ్చేందుకు శుక బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో ఏళ్ల తరబడి ఆధ్యాత్మిక ప్రవచనాలు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. ప్రస్తుతం సుఖ బ్రహ్మ ఆశ్రమం ఆధ్వర్యంలో చాతుర్మాస వ్రత ప్రవచనాలకు స్థానిక ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో అనుమతులు ఇ వ్వ క ఎ ో వ డ ం సరికాదన్నారు.గతంలో దేవస్థానం ఆధ్వర్యంలో వరదరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో గీతా మహా యజ్ఞం, ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహించే వారని గుర్తు చేశారు. వరదరాజుల స్వామి ఆలయ నిర్మాణం దృష్ట్యా గతంలో తాము దేవస్థానం చైర్మన్గా ప్రవచనాలకు ముత్యాలమ్మ గుడి కళ్యాణ మండపంలో అనుమతించి ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులు వినే విధంగా చేశామన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలోనే ప్రవచనాలకు అవసరమైన సదుపాయాలు కల్పించామని, ప్రసాదాల వితరణ కూడా



చేసినట్లు గుర్తు చేశారు.హిందూ ధార్మిక ప్రచారాన్ని విస్తృతం చేస్తూ ఆధ్యాత్మిక ప్రవచనాలకు ఎల్లవేళలా ప్రోత్సహించేలా చేయాల్సిన దేవస్థానమే అనుమతులు లేదు అనడం అర్ధరహితమన్నారు. శ్రీకాళహస్తి ఆలయ ఈవో బాపిరెడ్డికి కింద స్థాయి అధికారులు ఎలాంటి సమాచారమిచ్చారో సరిచూసుకొని గతంలో తమ ట్రస్ట్ బోర్డు దేవస్థానం ఆధ్వర్యంలోనే ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగేలా సహకారం అందించాలన్న చేసిన తీర్మానాన్ని గుర్తించి, ప్రవచనాలకు అనుమతులు ఇవ్వాలని కోరారు.శ్రీకాళహస్తిలో ఆధ్యాత్మిక చింతనతో దైవ మార్గంలో సాగేలా జ్ఞాన చైతన్యాన్ని కలిగించే బాధ్యత దేవస్థానంపై ఉందని,ఆధ్యాత్మిక ప్రవచనాలు చేసే వారిని ప్రోత్సహించి తగు సౌకర్యాలు కల్పించాలన్నారు.

# ప్రలోభాలు పెట్టి పార్టీలోకి చేర్చుకోలేదు వైకాపా

**నాగభూషణం రెడ్డి**



చౌడేపల్లి ఆగస్టు 5 మనం న్యూస్: మండలం లోని శెట్టిపేట పంచాయతీ తోటకురప్పల్లికి చెందిన కుమార్ రాజు ఈనెల 3న వైకాపాలో చెర్రీ మరల సొంతగూడు తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ క్రమంలో ప్రోలోపాలకు ఆకర్షణకు లోనై వైకాపాల చేరానని కుమార్ రాజు పేరుకొని మరల తెలుగుదేశం పార్టీలోకి చేరారు దీంతో వైకాపా మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వైకాపా మండలాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో నాలుగు రోజులుగా బాబు షూరిటీ మోసం గ్యారంటీ అన్న నినాదంతో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండలంలో పర్యటిస్తున్నట్లు వివరించారు ఈ క్రమంలో కుమార్ రాజా తమ పార్టీ విధివిధానాలను గుర్తించి ఆకర్షితులై పార్టీలో చేరారని ఇందులో ఎలాంటి ప్రలోభాలు ఆకర్షణలు లేవని ఆయన అన్నారు వైకాపా అధికారంలో లేదని అలాంటప్పుడు తాము ప్రలోభాలకు ఎలా గురిచేస్తామని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో తమకు సంబంధం లేని విషయాల్లో చౌకబారు మాటలు విడచి పెట్టాలని సూచించారు పెద్దకొండామర్రి సర్పంచ్ జయసుధ మండల వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి మాజీ ఎంపిపి రుక్మిణమ్మ వైకాపా మండల ఉపాధ్యక్షుడు జంగాలపల్లి వెంకట్రమణ దుర్గసముద్రం చెంగారెడ్డి కో ఆప్షన్ సభ్యులు షాదిక్ బాషా మాజీ సింగిల్ విండో చైర్మన్ రవిచంద్రా రెడ్డి సర్పంచులు ఓబుల్ రెడ్డి రఘురామి రెడ్డి సమీర్ భాషా, నాయకులు శంకర్ రెడ్డి చిట్రెడ్డిపల్లి కృష్ణప్ప శెట్టిపేట శంకర సుబ్రహ్మణ్యం రాజు దుర్గసముద్రం అమరనాథ్ ప్రభాకర్ రెడ్డి వెంగళ పల్లి శ్రీనివాసులు శ్రీరాములు రెడ్డి, ఓదులపేట శేషాద్రి తానాయిండ్లు వెంకటేష్ రాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు.**



చంద్రగిరి ఆగస్టు 5 మనం న్యూస్ : ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గం పిలుపుమేరకు మంగళవారం చంద్రగిరి జర్నలిస్టులు మరియు ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు గల్లా సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చంద్రగిరి మండల రెవెన్యూ కార్యాలయానికి జర్నలిస్టులు చేరుకొని తహశీల్దారు శివరామ సుబ్బయ్య కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రెడిటేషన్ లేక పోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలను పొందలేకపోతున్నారు. 2019 నాటికి రాష్ట్రంలో 23000 మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్లు ఉండగా 2019-2024 మధ్య గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు నిబంధనలతో, అసంబద్ధ నియమాలతో ఆక్రెడిటేషన్ల సంఖ్యను 9 వేలకు కుదించింది పాత అక్రెడిటేషన్ల గడువును పదేపదే పొడిగిస్తూ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం జర్నలిస్టులను తీవ్రంగా వేధించింది. దాంతో అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లేకపోవడమే కాకుండా వారికి హెల్త్ కార్డ్ పొందే అవకాశాన్ని కూడా కోల్పోయారు.

గత ప్రభుత్వం అమలు చేసిన అడ్డగోలు నియమాలను సవరించి పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు జారీ చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఇంతవరకూ అక్రెడిటేషన్ నియమాల సవరణకు సంబంధించిన కొత్త జీవో విడుదల కాలేదు. దాంతో గత ప్రభుత్వం నాటి అక్రెడిటేషన్లు మాత్రమే ఇంకా కొనసాగుతున్నాయి. ఈ ఏడాదిలో పాత అక్రెడిటేషన్ల గడువును ఇప్పటికే మూడుసార్లు పొడిగించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రెడిటేషన్ల గడువు ఆగస్ట్ 31 వ తేదీకి ముగుస్తున్నది. మరోసారి గడువు పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త అక్రెడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రాష్ట్రంలో అమల్లో ఉన్న వర్కింగ్ జర్నలిస్టుల హెల్త్ కార్డ్ పథకంలో ఉన్న లోటుపాట్లను సవరించి దాన్ని మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని, %ఔజీసూ% పథకం అమల్లో ఎదురవుతున్న రోజువారీ సమస్యల పరిష్కారానికి సమాచార శాఖ, ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులతో ఒక త్రైపాక్షిక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనీ, తద్వారా జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జర్నలిస్టుల సర్వీసును, వయసును, విధినిర్వహణ ద్వారా సమాజానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని, విశ్రాంత జీవితాన్ని గౌరవప్రదంగా గడపడానికి వీలుగా పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛను పథకాన్ని మన రాష్ట్రంలో ప్రారంభించాలి. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 2016 లో ప్రవేశపెట్టగా, గత ప్రభుత్వం నిలిపి వేసిన ప్రమాద బీమా పథకాన్ని వెంటనే పునః ప్రారంభించాలని కోరుతున్నాము. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని తహశీల్దార్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సభ్యులు సోమనాథ్ రెడ్డి, లీలాకృష్ణ, కన్నయ్య, మనోహర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, సురేష్, శంకర్, చంద్రశేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాలు ధర్నా

**ప్రభుత్వం స్పందించకపోతే మరో బషీర్ బాగ్ ఉద్యమం**

**సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు హెచరిక**




మదనపల్లి ఆగస్టు 5 మనం న్యూస్:ప్రజల పైన విద్యుత్ భారాల మోపే విధానాన్ని విరమించుకుని, ఆదానికి లాభాలు చేకూర్చే స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, లేని పక్షంలో మరో బషీర్బాగ్ లాంటి విద్యుత్ పోరాటం తప్పదని సిపిఎం అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు హెచ్చరించారు. మంగళవారం విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా, స్మార్ట్ మీటర్లు రద్దు చెయ్యలని కోరుతూ ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ట్రాన్స్కో డిఈ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి, స్మార్ట్ మీటర్లు వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్ ప్రారంభించిన స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్, ఎఫ్పిపిసిఎ చార్జీలతో పాటు సెకి ఒప్పందం, అదానికి భూముల అప్పగింత వంటి విధానాలను చంద్రబాబు కూడా కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరిద్దరి ప్రభుత్వాలకు తేడా లేదని, ప్రధాని నరేంద్రమోడీ చేతిలో ఇద్దరు కీలుబొమ్మగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ భారాల దెబ్బకు విజయనగరం, విశాఖపట్నంలో ఫెర్రో ఎల్లాయిస్ కంపెనీలు మూతపడ్డాయని, గార్మెంట్ ఫ్యాక్టరీలు సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు. ఉన్న స్వదేశీ పరిశ్రమలను మూతవేయిస్తూ, విదేశీ కంపెనీలు ద్వారా ఉపాధి పెంచుతామని ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతోందన్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న జెన్కో నుంచి విద్యుత్ తీసుకోకుండా ప్రైవేట్ నుంచి అధిక ధరతో కొనుగోలు చేస్తూ ప్రజల నెత్తిన ఆ భారాలు మోపుతున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను బిగిస్తే పగలకొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి నారా లోకేష్ అధికారంలోకి రాగానే బిగిస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లపై అదానికి టిడిపి లంగిపోయిందని, సెకి ఒప్పందానికి ఈ ప్రభుత్వం కొమ్ము కాస్తుందని విమర్శించారు. దేశంలో ఆంధ్రప్రదేశ్ అదాని హబ్గా మారిపోతుందని విమర్శించారు. ట్రూడౌన్ పేరుతో ఛార్జీలను తగ్గిస్తున్నామని ప్రజల్లో భ్రమ కల్పిస్తున్నారని చెప్పారు. ప్రజలతో ఓట్లు వేయించుకున్న వైసిపి, టిడిపి ప్రభుత్వాలు భారాలు మోపుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెకి ఒప్పందానికి వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో పాటు ప్రస్తుత ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కోర్టులో కేసులు వేశారని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం గమ్మున ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదానితో జరిగిన సెకి ఒప్పందం ఘోరమని, ఏ రాష్ట్రంలోనూ ఇలా జరగలేదన్నారు. అధికారంలోకి వస్తే ఛార్జీలను పెంచబోమని చెప్పి రూ.15 వేలకోట్లు భారం ప్రజలపై టిడిపి మోపిందన్నారు. స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సంస్కరణలు రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. పార్లమెంట్లో ఆమోదం లేకుండా వీటిని ఎలా అమలు చేస్తారని నిలదీశారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లు అదాని కార్యాలయంలో, మూడు నల్ల వ్యవసాయ చట్టాల బిల్లు అంబాని కార్యాలయంలో రూపొందించారని విమర్శించారు. రాష్ట్రంలో మరో బషీర్బాగ్ ఉద్యమాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు ప్రజలను దగా చేస్తున్నాయని విమర్శించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ జరుగుతున్న ప్రజా పోరాటాలు విస్తృతం కావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు హరిశర్మ, నాగరాజు, నరసింహ, షాహీన ప్రజా సంఘాల నాయకులు రామకృష్ణ, రాజు, సాంబశివ, ముబారక్, తిరుమల, జయబాబు, అఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి మీద వైసీపీ వారే దాడి

**చేసి ఆ నేపాన్ని టీడీపీ మీద రుద్దాలని వైసీపీ నేతలు చూస్తున్నారు.**

**ఈ దాడిలో మాకు ఎటువంటి సంబంధం లేదు బీటెక్ రవి**



పులివెందుల, ఆగస్టు 5ఒక గంట క్రిందట ఒక సంఘటన జరిగింది .ఒక సంఘటన జరిగింది ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీకి చెందిన అంకిరెడ్డి సురేష్ రెడ్డి అలియాస్ సైదాపురం చంటి అతని మీద టీడీపీ శ్రేణులు దాడులు చేశారు అని మేము ఇలాంటి దాడులకు భయపడం అని ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడడం జరిగింది.

సూటిగా అవినాష్ రెడ్డిని ఒక ప్రశ్న అడుగుతున్న సైదాపురం చంటి అనే అతను వైసీపీ పార్టీకి చెందిన వాడు కాదు .ఈ రోజు పులివెందుల మండల జడ్పీటీసీ నామినేషన్ల ఉపసంహరణ గడువు కూడా ముగిసింది.అతను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు అతనికి ఎన్నికల కమిషన్ బీరువా గుర్తు కేటాయించడం జరిగింది. మూడు నాలుగు రోజుల నుంచి మేము ఈ తతంగం అంత చూస్తున్నాం వాళ్ళకు వాళ్ళకు మధ్య మనస్పర్థలు వచ్చి అతను స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరిగింది. వైసీపీకి చెడ్డ పేరు వస్తుంది అని గత మూడు రోజుల నుంచి వైసీపీ ముఖ్య నాయకులు బ్రతిమిలాడుతు, ప్రలోభ పెడుతూ,బయపపెడుతూ ఉన్నారు అని అందరికి తెలుసు

అతను వైసీపీ చెందిన వాడు అని ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతున్నాడు ఒకసారి ఎన్నికల బ్యాలెట్ చూసుకో అతను ఏ పార్టీ నుంచి పోటీ చేస్తున్నాడో.అతను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు.ఒక వేళ టీడీపీ శ్రేణులు దాడి చేసి ఉంటే ఎవరైనా సరే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోతారు. వైస్ భారతి తండ్రి అయినటువంటి ఈసీ గంగిరెడ్డి హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. గతంలో వివేకానంద రెడ్డి కేసులో ఈసీ గంగిరెడ్డి ఆసుపత్రి సిబ్బంది దగ్గర ఉండి కుట్లు వేయడం జరిగింది. అయ్యితే ఈరోజు సైదాపురం చంటిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళకుండా ఈ సి. గంగిరెడ్డి ఆసుపత్రికి తీసుకువెళ్లడంలో మాకు చాలా అనుమానాలు ఉన్నాయి. అతనికి ఏదైనా ఇంజక్షన్ వేసి అప్పటి వివేకానంద రెడ్డి కేసు మా బురద చల్లినట్లు ఈ కేసు కూడా మా మీద బురద చల్లడనికి ప్రయతినిస్తున్నారు.

నేను పోలీసు వారిని కోరుచున్నది ఏమిటంటే అతి త్వరగా అతనిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి మెరుగైన వైద్యం అందించకపోతే ఈ వైసిపి వారి నుంచి అతనికి ప్రాణహాని ఉంది. రాచమల్లు ప్రసాద్ రెడ్డి గారు గత మూడు రోజుల నుంచి బ్రహ్మంగారు కాలజ్ఞానం చెప్పినట్లుగా టిడిపి నాయకులు మా మీద దాడి చేస్తున్నారని చేస్తారని చెబుతున్నాడు వారంతా వారే చేసుకుని మా మీద నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు.

## చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం గౌరవ అధ్యక్షులు కె.గోపి గౌడ్ ఆర్.కె.పామ్ హౌస్ బొమ్మా యపల్లెకి విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర హెూం మంత్రి పరమేశ్వర్



బంగారుపాళ్యం ఆగస్టు 5 మనం న్యూస్: శ్రీ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దర్శనం కు కుటుంబ సమేతంగా వెళుతున్న కర్ణాటక రాష్ట్ర హెూం మంత్రి శ్రీ పరమేశ్వర్ గోపి గౌడ్ ఆహ్వానించి బొమ్మా యపల్లె అర్.కె.ఫామ్ హౌస్ నందు విందు భోజనం ఏర్పాటు చేసి సత్కరించి హెూం మినిస్టర్ దంపతులు కు శాలువా కప్పి సన్మానించారు. తదుపరి కాణిపాకం దర్శనానికి కర్ణాటక హెూం మంత్రి పరమేశ్వర్ వారి కుటుంబంతో వెళ్లడం జరిగింది. ఈకార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఈడిగ బిసి సంక్షేమ సమితి అధ్యక్షులు బుస్సా నాగరాజ గౌడ్, చిత్తూరు జిల్లా ఈడిగ గౌడ్ సంఘం యువసేన ప్రధాన కార్యదర్శి లేబాకుల మురళిగౌడ్ గౌడ్, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అట్లూరి ఎల్లప్పగౌడ్, బొమ్మా యపల్లె గౌరీయూత్ గెడ్డం శంకర్ గౌడ్, రమేష్ గౌడ్ మాదిరి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## పాస్పోర్ట్ మిస్సింగ్. వెస్ట్ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు.

తిరుపతి, ఆగస్టు 05 (మనం న్యూస్) అలిపిరి దగ్గర గుర్తుతెలియెన దుండగులు బ్యాగ్ చోరీ. మా యొక్క బ్యాగ్ మిస్ అయినది. అందులో మా మనవడి పాస్పోర్ట్ మరియు జిరాక్స్ ఆధార్ కార్డులు బట్టలు ఉన్నవి. మా మనమడి పేరు పార్లపల్లి అగస్త్య రెడ్డి పాస్పోర్ట్ నెంబర్ ఏ 15876662. వెస్ట్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేశారు.

## దివ్యాంగులకు సహాయ జీవన పరికరాల ప్రత్యేక గుర్తింపు శిబిరం (అసెస్మెంట్ క్యాంపు )

ఆగస్టు 6, 7, 8 తేదీలలో దివ్యాంగులకు మరియు వయో వృద్ధులకు సహాయ జీవన పరికరాల ప్రత్యేక గుర్తింపు శిబిరం.

మదనపల్లె, ఆగస్టు 5:మనం న్యూస్:అన్నమయ్య జిల్లాలో దివ్యాంగులు మరియు వయో వృద్ధుల కోసం సహాయక పరికరాల ప్రత్యేక గుర్తింపు శిబిరాలు ( అసెస్మెంట్ క్యాంపు ) ఆగస్టు 6, 7, 8 తేదీలలో నిర్వహించనున్నట్లు వెలుగు సంస్థ కార్యదర్శి శ్రీ ఎం. ఉదయ మోహన్ రెడ్డి తెలిపారు. సంస్థ ఆధ్వర్యంలో మరియు జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ సహకారంతో ఈ శిబిరాలు జరగనున్నాయి.ఈ శిబిరాలలో వీల్ చైర్లు, ట్రై సైకిల్స్, వాకింగ్ స్టిక్స్, చైర్స్ , హియరింగ్ ఎయిడ్స్, కృత్రిమ అవయవాలు వంటి అనేక పరికరాలు అర్హులైన దివ్యాంగులకు మరియు వయో వృద్ధులకు గుర్తింపు శిబిరం ( అసెస్మెంట్ క్యాంపు ) ఏర్పాటు చేయడం జరిగినది. జిల్లా మొత్తంలో మూడు బృందాలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాయి.ఈ శిబిరాల్లో పాల్గొనదలచిన దివ్యాంగులు మరియు వయో వృద్ధులు తమ వెంట వారి సదరం సర్టిఫికెట్ ( మెడికల్ సర్టిఫికెట్), ఆధార్ కార్డు, 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటో వంటివి తప్పకుండా తీసుకొని రావాలని వెలుగు కార్యదర్శి శ్రీ ఎం. ఉదయ మోహన్ రెడ్డి గారు విజ్ఞప్తి చేస్తూ, ఈ అవకాశాన్ని అవసరమైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## మత్తు పానీయాలకు యువత జీవితం చిత్తు కాకూడదు..!

**మాదకద్రవ్యాలను నిర్మూలిద్దాం - ఆత్మ హత్యలను అరికడుదాం అనే అంశంపై గ్రామంలో విద్యార్థుల చేత ర్యాలీ**




కడప/కుబీర్ ఆగస్టు 5 : సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం మంగళవారం కుబీర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో " మత్తుకు యువత చిత్తు కాకూడదు" అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణా రాష్ట్ర సమాచార హక్కు విభాగం చైర్మన్ డా. సాప పండరి హాజరయ్యారు. సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్ల గంగాధర్ వ్యవహరించారు. ఈ సందర్భంగా పండరి మాట్లాడుతూ "మాదకద్రవ్యాలు - వాటి పరిణామాలు" అంశంపై గ్రామంలోనీ, ప్రధాన కూడలిలలో అవగాహన కల్పించడానికి భారీ ర్యాలీ నిర్వహించామన్నారు. " మత్తు పదార్థాల వల్ల యువత - జీవితం చిత్తు చేసుకోవద్దని " గంజాయి,గుట్కా, బీడీ, సిగరెట్, తంబాకు, కొకైన్ వంటి వ్యసనాలకు లోనట్టయితే, జీవితాలు గుల్లవుతాయని, సంసారం నాశనం అవుతుందని, ఆర్థిక పరిస్థితులు దెబ్బతింటాయని, శారీరక, మానసిక రోగాలు వచ్చి, కుటుంబ సభ్యులకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా విద్యార్థులందరూ 24 క్యారెట్స్ బంగారం లాంటి వారని, మీరందరూ అలాగే ఉండిపోకూడదని, నగగా మారితేనే అందమని, అలా నగగా మారాలంటే" అవుసలి కొలిమిలో "అగ్నికి కాలాలని, కరగాలని,అవుసలి వారి చేతి సుత్తేతో దెబ్బలు తినాలని అప్పుడే నగగా మారి మనకు అందం ఇస్తుందని అన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలని, తల్లిదండ్రుల పట్ల ప్రేమానురాగాలతో కలిగి ఉండాలని సూచించారు. యువత కూడా బంగారు నగల మెరుస్తారని, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకు వస్తారని తెలియజేశారు. అనవసరంగా చలనచిత్రంలో కదిలే బొమ్మలను చూసి, వారికి ఫ్యాన్స్ కావడం, మన ప్రాణాలను పోగొట్టుకోవడం సరైన పద్ధతి కాదని అన్నారు. చిత్రంలో కనబడే వారు నిజమైన హీరోలు కాదని, అహర్నిశలు నెలల తరబడి కుటుంబాన్ని వదిలేసి ఎక్కడో ఇతర రాష్ట్రాలలో చల్లటి చలిలో, ఎండలో, వర్షంలో కంటికి కునుకు లేకుండా మనల్ని రక్షిస్తున్న ఆర్మీ జవాన్లు నిజమైన హీరోలని పేర్కొన్నారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా, విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, అనేక పండుగల సందర్భంగా ఇలా, పండగ పబ్బాలకు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, లా అండ్ ఆర్డర్" శాంతి భద్రతలను అనునిత్యం కాపాడుతున్న పోలీసులు రియల్ హీరోస్ అన్నారు. మన కోసం పాఠాలు చెప్పడానికి వస్తున్న ఉపాధ్యాయులు రియల్ హీరోస్ అని తెలియజేశారు. ఈరోజు ఎటువంటి ఖర్చు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛ వాయును పీల్చుకొని హాయిగా బ్రతుకుతున్నామని, అనవసరమైన వ్యసనాలకు గురైనట్లయితే, హాస్పిటల్లో మంచానికి పరిమితం కావలసి వస్తుందని, ప్రతి గంటకు వేలకు వేల రూపాయలు చెల్లించవలసి వస్తుందని, తల్లిదండ్రులు ఉన్న భూమిని, ఇల్లును అమ్ముకోవాల్సిన పరిస్థితిని వస్తుందని అన్నారు. ఇటువంటి పరిస్థితులు రాకుండా, జాగ్రత్తగా, క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు. నిర్మల్ జిల్లా వైస్ చైర్మన్ లక్ష్మణరావు పటేల్ మాట్లాడుతూ తల్లిదండ్రి యందు దయలేని పుత్రుండు పుట్టనేమి వాడు గిట్టనేమి - పుట్టలోని చెదలు పుట్టదా గిట్టదా విశ్వదాభిరామ వినురవేమ" అంటూ తల్లిదండ్రుల గొప్పతనాన్ని పద్యాల రూపంలో చక్కగా వర్ణించారు. ఏమయి అయిషి కొడుకులు ఏమైపోతున్నారు చేతికి వచ్చిన కొడుకులు కొడుకులు - ఏమైపోతున్నారు , అనేక చక్కని కవిత్వాన్ని వినిపించి ఔరా! అనిపించుకున్నారు. ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ వాల్కోడ్ పెంటాజీ విద్యార్థులకు మ్యాజిక్ అండ్ మ్యూజిక్ రూపంలో చక్కటి సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కుబీర్ మండల మాజీ విద్యా కమిటీ సభ్యుడు నాగేష్ మాట్లాడుతూ ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సట్ల గంగాధర్ ఉపాధ్యాయ బృందం, అతిథులు, గ్రామస్తులు ఎస్.జె.డబ్ల్యూ.హెచ్.ఆర్.సి ప్రతినిధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.